



- భళా.. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల 7లో
- ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం బిక్షాటన 6లో
- ఏజెన్సీలో తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు 6లో
- సకల హంగులతో సైనిక సంక్షేమ కార్యాలయం 7లో
- 14, 15 తేదీల్లో కథాంతరంగం 7లో

వారంతా కాయకష్టం చేసి కడుపు నింపుకొనే గిరిజనులు.. వారికున్నదే కొద్దిపాటి భూమి.. అయినా సరే వృథాగా పోతున్న నీటితో ఎంతోమంది రైతులకు సాగునీరందుతుందంటే తమ భూమిని కాలువ నిర్మాణానికి ఇచ్చేశారు. భూమి ఇస్తే తక్షణమే పరిహారం ఇస్తామన్న పాలకులు, అధికారులు... ఆ తర్వాత ఆ మాట మరిచారు. ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా 16 ఏళ్లుగా పరిహారం కోసం బాధిత గిరిజనులు ఎదురు చూస్తున్నా 'అదిగో ఇదిగో' అంటూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప వారికి పరిహారం అందలేదు. పైగా కొందరు అధికారులు 'మేం ఇచ్చింది తీసుకోండి.. లేదా ఎదురుచూడండి' అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందిస్తేనే తీసుకుంటామని వారు చెబుతున్నారు. మరోవైపు పరిహారం సమస్య పరిష్కారం కాకపోవడంతో కాలువ పనులు కూడా నిలిచిపోయాయి. దీంతో తమ పొలాలకు సాగునీరు అందుతుందని ఆశించిన రైతులకు ఎదురుచూపులే మిగిలాయి.



పరిహారం పరిహాసం

- 16 ఏళ్ల క్రితం వెంకమ్మ చెరువు వరద కాలువ కోసం భూసేకరణ
- భూములిచ్చిన ఏడు గ్రామాల గిరిజనం
- పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న 120 మంది రైతులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నిర్వాసితుల ఆందోళనలతో నిలిచిపోయిన కాలువ నిర్మాణం
- కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని వేడుకోలు
- అశ్వారావుపేట మండలంలో కొలిక్కిరాని కాలువ పంచాయితీ

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి సమీపంలో సుమారు 250 ఎకరాల్లో వెంకమ్మ చెరువు ఉంది. ఈ చెరువు కింద 2వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏటా వర్షాకాలంలో పైనుంచి వచ్చే వరదనీటితో చెరువు నిండి అలుగు ద్వారా వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. ఇలా పోతున్న నీటిని సద్వినియోగం చేసి మండలంలోని వినాయకపురం, దబ్బతోగు, మల్లాయిగూడెం ప్రాంతాల్లో ఉన్న చెరువులను నింపి సాగు నీరందించేందుకు 2005లో అప్పటి ప్రభుత్వం వెంకమ్మ చెరువు వరద కాలువ పనులకు శ్రీకారం చుట్టింది. 2005 డిసెంబరు 31 అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పెదవాగుప్రాజెక్టు వద్ద కాలువకు శంకుస్థాపన చేశారు. 2008లో రూ.6కోట్ల అంచనా వ్యయంతో పనులను ప్రారంభించారు. తరువాత అంచానా వ్యయం రూ.15కోట్లకు పెంచారు. 2008లో పనులు సక్రమంగానే సాగినా ఆ తరువాత నిధుల కొరత, పరిహారం చెల్లింపు ఆలస్యం కావటం వంటి కారణాలతో పనులు ఆగిపోయాయి. ఈ క్రమంలో ఆ కాలువ నిర్మాణం నేటికీ అసంపూర్తిగానే మిగిలింది.

పదహారేళ్లుగా ఎదురు చూపులు

వెంకమ్మ వరదకాలువ నిర్మాణంతో ఊట్లపల్లి, నల్లబాడు, వేదాంతపురం, రామన్నగూడెం, మల్లాయిగూడెం, దిబ్బగూడెం, దబ్బతోగు భూములకు సాగునీరు అందుతుంది. ఈ కాలువ నిర్మాణంలో అధికారుల లెక్కల ప్రకారం 44 ఎకరాల భూమిపోయింది. ఇందులో 21ఎకరాలు పట్టాభూమి కాగా 23 ఎకరాలు అసైన్‌మెంట్ భూమి ఉంది. ఇది కాకుండా మరో 50 ఎకరాల వరకు భూమి కాలువ నిర్మాణం చేపట్టడం ద్వారా వ్యవసాయం చేసే అవకాశం లేకుండా పోయింది. అనేక మంది పేద గిరిజన రైతులు తమ భూములను కాలువ నిర్మాణం కోసం అందించారు. అయితే భూమిని కోల్పోయిన రైతుల్లో పట్టా కలిగిన రైతులకు ఎకరానికి రూ.1.30లక్షల చొప్పున 2008లో పరిహారం అందించారు. ఆ తరువాత మిగిలిన రైతులకు అందిస్తామని అధికార యంత్రాంగం, పాలకులు చెప్పారు. ఇదే సమయంలో అటవీశాఖ నుంచి తీసుకున్న (మిగతా 6వ పేజీలో)

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు షురూ

- రామాలయం గోపురాలు, ఉత్తర ద్వారానికి రంగులు
- నేటి నుంచి ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు


ఉత్తర ద్వారం వద్ద సున్నం వేస్తున్న దృశ్యం

భద్రాచలం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని దేవస్థానం అధికారులు ఏర్పాట్లను ప్రారంభించారు. రూ.52.59 లక్షలతో 12 రకాల పనులను దేవస్థానం ఇంజనీరింగు విభాగం చేపడుతోంది. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను సైతం ఇటీవల పూర్తిచేశారు. ఈ క్రమంలో రామాలయంలోని నాలుగు వైపులా గోపురాలకు రంగులను వేస్తున్నారు. రామాలయం ప్రహరీ గోడలకు సున్నాలను వేస్తున్నారు. ఉత్తరద్వారం వద్ద సైతం సున్నాలను వేసే పనులను నిర్వహిస్తున్నారు. మరో మూడు వారాల్లో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ప్రారంభంకానుండగా దేవస్థానం అధికారులు పనులను వేగవంతం చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జనవరి పదిన ఉత్తరద్వారంలో స్వామి వారిని తిలకించేందుకు వీవీఐపీలు, వీఐపీలు, భక్తులు అధిక సంఖ్యలో రానుండటంతో బందోబస్తు ఏర్పాట్లను భద్రాచలం ఇన్‌చార్జి డీఎస్పీ రవీందర్ రెడ్డి స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఉత్తరద్వారం వద్ద వీవీఐపీ బందోబస్తు ఏ విధంగా చేపట్టాలి ఇతరత్రా అంశాలపై ఆయన స్థానిక అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు

ఉత్తరద్వారంలో ప్రత్యక్షంగా తిలకించే భక్తుల కోసం దేవస్థానం ఆన్‌లైన్ ద్వారా బుధవారం నుంచి టికెట్ల విక్రయాలను ప్రారంభించనుంది. రూ.2 వేలు, రూ.1000, రూ.500, రూ.250 విలువ గల సెక్టార్ టికెట్లను ప్రత్యక్షంగా ఉత్తర ద్వార దర్శనం వీక్షించే భక్తుల కోసం భద్రాద్రిటెంపుల్.తెలంగాణ.జీవో.ఇన్‌లో భక్తులకు అందుబాటులో ఉంచారు. ఉత్తర ద్వార దర్శనంలో ప్రత్యక్షంగా దర్శించుకోలేని భక్తులు పరోక్ష సేవలు సైతం భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చింది. రూ.2 వేలు, రూ.1000 వెబ్‌సైట్ ద్వారా బుధవారం ఉదయం 11 గంటల నుంచి బుకింగ్ సదుపాయం కల్పించినట్లు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు ఈ నెల 25 నుంచి జనవరి పది తెల్లవారుజాము 5 గంటల వరకు దేవస్థానం తానీషా కల్యాణ మండపం కార్యాలయంలో(సీఆర్‌వో) ఒరిజినల్ టికెట్లను పొందవచ్చునని సూచించారు. భక్తులు దేవస్థానం కల్పించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముక్కోటి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

వివరాలు : 7లో

ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తుల సంఖ్య 4,604

- ముగిసిన ఓటర్ల నమోదు గడువు
- ఓటు నమోదుపై ఉపాధ్యాయుల అనాసక్తి

ఖమ్మం కలెక్టరేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం ముగిసింది. నవంబరు 6వ తేదీ వరకు ఓటరు నమోదుకు షెడ్యూల్ విడుదలైంది. అయితే దరఖాస్తులు అతితక్కువగా రావడంతో నెలరోజులకు పైగా నమోదుకు అవకాశం కల్పించారు. 2019 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 3,634 మంది ఓటర్లు నమోదవ్వగా ఈసారి ఇప్పటి వరకు 4,904 మంది నమోదు చేసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు ప్రతిసారీ కొత్తగా చేసుకోవాల్సి ఉంటుంది. ఉపాధ్యాయ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను ఎన్నికల ముందు తయారుచేస్తారు. గతంలో ఓటరు జాబితాలో నమోదైన వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఫారం-19 ప్రకారం మళ్లీ దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఓటరుగా నమోదు చేసుకునే ఉపాధ్యాయులు గత ఆరు సంవత్సరాల్లో మూడు సంవత్సరాల పాటు విద్యా బోధన చేసినట్లు సంబంధిత విద్యాసంస్థ నుంచి ధ్రువీకరణ సర్టిఫికెట్ జత చేయాల్సి ఉంటుంది. గత నెల 6 వరకు ఓటరు నమోదుకు గడువు అవకాశం కల్పించగా నమోదు ప్రక్రియ అంతంతమాత్రమే నమోదైంది. దీంతో ఈ గడువును ఈనెల 9వరకు పొడిగించారు.

మండలాల వారీగా...

బోనకల్‌లో 47, చింతకానిలో 44, ఏన్కూరులో 76, కల్లూరులో 134, కామేపల్లిలో 102, ఖమ్మం రూరల్‌లో 571, ఖమ్మం అర్బన్‌లో 2165, కొణిజర్లలో 73, కూసుమంచిలో 76, మధిరలో 205, ముదిగొండ 45, నేలకొండపల్లిలో 64, పెనుబల్లిలో 85, రఘునాథపాలెంలో 48, సత్తుపల్లిలో 306, సింగరేణిలో 183, తల్లాడలో 47, తిరుమలాయపాలెంలో 46, వేంసూరుల 70, వైరాలో 153, ఎర్రుపాలెంలో 69 దరఖాస్తులు అందాయి. మొత్తంగా 4604 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

నకిలీ పత్రాలతో 'కల్యాణలక్ష్మి'కి ఎసరు

- వైరాలో వెలుగుచూసిన బాగోతం
- ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది అప్రమత్తతతో అక్రమార్కుల ఆటకట్టు
- పత్రాలన్నీ నకిలీవని నిర్ధారించిన అధికారులు

వైరా, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ పత్రాలతో కల్యాణలక్ష్మి సొమ్మును కాజేసేందుకు చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. వైరా ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జి గుగులోతు రాము, సహాయకుడు భరత్ అప్రమత్తతతో ఈ నకిలీ బాగోతం వెలుగుచూసింది. కొణిజర్ల మండలంలోని అంజనాపురానికి చెందిన ఒక యువకుడు నకిలీ పత్రాలు సృష్టించి వైరాకు సంబంధం లేని దంపతులను తెరమీదకు తీసుకువచ్చి కల్యాణలక్ష్మి సొమ్మును కాజేసేందుకు ప్రయత్నించాడు.

వైరా మునిసిపాలిటీ 14వ వార్డులోని లంబాడ తండాకు చెందిన రోహిణి అని పేర్కొంటూ కల్యాణలక్ష్మి కోసం దరఖాస్తు చేశారు. ఆమెకు వైరాతో ఎలాంటి సంబంధం లేదు. 14వ వార్డులోని ఇంటి నెంబర్ 7-231/బిలో నివాసముంటున్నట్లు నకిలీ ఆధార్‌కార్డును సృష్టించారు. అయితే ఆ వార్డులో 7-231గల ఇల్లు మాత్రమే ఉన్నట్లు మునిసిపాలిటీ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అలాగే దరఖాస్తుతోపాటు జతచేసిన రేషన్‌కార్డు కూడా నకిలీదే. రెవెన్యూ రికార్డులు (మిగతా 6వ పేజీలో)

సందడిగా ముగిసిన సైన్స్‌ఫెయిర్

- రాష్ట్ర స్థాయికి 26 ఎగ్జిబిట్ల ఎంపిక
- విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- ఉత్తమ ఎగ్జిబిట్లను తయారుచేసిన విద్యార్థులను అభినందించిన అతిథులు



ఖమ్మంలో సైన్స్‌ఫెయిర్ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఖమ్మం ఖానాపురం హవేలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో గల విక్రమ్ సారాభాయ్ ప్రాంగణంలో రెండురోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక, ఇన్‌స్పైర్ ప్రదర్శన మంగళవారంతో ముగిసింది. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనను ప్రభుత్వ, రెసిడెన్షియల్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైనా హాజరై ప్రదర్శనలను తిలకించి ఉత్తమ ప్రదర్శనలు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో వైజ్ఞానిక దృక్పథం పెంపొందించడం లో ఇటువంటి ప్రదర్శనలు ఉపకరిస్తాయని అన్నారు. సీఎస్ఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త చినరాజు మాట్లాడుతూ పిల్లలలో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం పెంపొందించాలని సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రాంగణం అందజేసిన ఎస్ఎఫ్ఎస్ యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ రాజారెడ్డికి, విద్యార్థులకు, గైడ్‌టీచర్లకు వసతి భోజన సౌకర్యం ఏర్పాటు చేసిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల కమిటీకి బాధ్యులు కాంతారావు, జాఫర్ మతిన్, పొలవరపు శ్రీకాంత్, కూడారపు సూరిబాబు, నాయుడు వేంకటేశ్వర రావు, వెలిసెట్టి నర్సయ్య, కొండపల్లి శశిధర్ రెడ్డిలకు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, అర్బన్ మండల విద్యాధికారి కేవీ శైలజ లక్ష్మి, డీఎస్‌వో జగదీష్, ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 546 సైన్స్‌ఫెయిర్, 119 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులలో రాష్ట్ర స్థాయికి 14 సైన్స్‌ఫెయిర్, 12 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు ,వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు

జూనియర్స్ విభాగం: ఆర్.అక్మిత-జెడ్పీహెచ్ఎస్ జల్లేపల్లి, ఎస్‌కే అమీర్‌హుస్సేన్-జెడ్పీహెచ్ఎస్ కొణిజర్ల, బి.ఐశ్వర్య-వివాన్ ద స్కూల్, కె.సంహిత-వివాన్ ద స్కూల్, ఎస్.రక్షిత-వివాన్ ద స్కూల్, ఉషశ్రీ- బ్లూస్‌మెన్స్ పాఠశాల, (మిగతా 6వ పేజీలో)

కరెంటుషాక్‌తో రైతు దుర్మరణం


మృతుడు దొడ్డ శ్రీను

- ధాన్యం ట్రాక్టర్‌కు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగలడంతో ఘటన
- త్రుటిలో తప్పించుకున్న మృతుడి సోదరుడు
- తీగలు కిందకు వేలాడుతున్నాయని గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- విద్యుత్‌శాఖ సిబ్బంది తీరుపై నిరసనలు

చింతకాని, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కరెంటుషాక్‌తో దొడ్డ శ్రీను(52) అనే రైతు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన చింతకాని మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు శ్రీను, తన సోదరుడు దొడ్డ రమణయ్య కలసి తాము కౌలుకు చేస్తున్న వరి పంటను మంగళవారం ఉదయం హార్వెస్టర్‌తో నూర్పిడి చేయించారు. అనంతరం గింజలను రమణయ్య ట్రాక్టర్‌లో గ్రామ సమీపంలో నన్నక రామారావు అనే రైతు పొలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఖల్లంలో ఆరబోసేందుకు తీసుకొచ్చారు. ఖల్లంలో 11 కేవీ విద్యుత్ తీగలు కిందకు ఉండగా వాటిని శ్రీను ఆయన సోదరుడు గమనించకుండా ట్రాక్టర్ హైడ్రాలిక్‌ను పైకి లేపడంతో ట్రక్కుకు కరెంటు తీగలు తగిలి ఒక్కసారిగా విద్యుత్ ప్రసారం కావడంతో ట్రక్కును పట్టుకున్న శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాక్టర్ నడుపుతున్న రమణయ్య త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. విద్యుత్ ప్రసార ధాటికి ట్రాక్టర్ టైర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. శ్రీను 15 ఎకరాల మొక్కజొన్న, (మిగతా 6వ పేజీలో)

రేపు ఏకసభ్య కమిషన్ రాక

- ఎస్సీ వర్గీకరణపై బహిరంగ విచారణ

ఖమ్మం కలెక్టరేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ గురువారం ఖమ్మం జిల్లాకు రానుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఆ రోజు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనునున్నట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో బహిరంగ విచారణ నిర్వహిస్తారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై వినతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. **నిర్వాహక కార్యాలయం:** 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, ఠాణే బేలాపూర్ రోడ్,మన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 20-12-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.12-2-68/1,1వ అంతస్తు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్,భద్రాచలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టిజి-507111.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MGURUPJ2406030012	ALLA JAYANTH	BDCLMPJ2406180007	BASIBOINA SAILAKSHMI
MGURUPJ2406030014	PULI PEDASAMMAIAH	BDCLMPJ2403210010	SHAIK PARVEEN
MGURUPJ2406050006	CHADALAWADA ADILAKSHMI	MGURUPJ2406210001	PEDDI RAMARAO
MGURUPJ2406070001	PODISHETTI SWARUPA	MGURUPJ2406240019	GOURABOINA KIRAN SRINIVAS
MGURUPJ2406080005	MATTAPALLI LAXMI	MGURUPJ2406260003	BOGIBOYINA KRISHNARJUN
BDCLMPJ2406100014	VENKANNA CHALLA	BDCLMPJ2406280004	RAVI BADAVATH
MGURUPJ2406100009	PADIGALA AADI NARAYANA	BDCLMPJ2406290010	DURGA CHALLA
MGURUPJ2406120006	THOTA RAMYA	BDCLMPJ2406290009	DURGA CHALLA
BDCLMPJ2406140002	VASAM MUTYALARAO		
BDCLMPJ2406140007	YARABOLU VENKATESH		

వేలం తేది: 20-12-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.1-165, లక్కినేని కృష్ణ కాంప్లెక్స్,మెయిన్‌రోడ్,కల్లూరుఖమ్మం టిజి-507209.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KLUR2PJ2406080003	RAFIQUE MOHAMMAD	STPLIPJ2406140004	GANGISETTI RAJA
KLUR2PJ2406100001	RAFIQUE MOHAMMAD	KLUR2PJ2406180001	ISMAIL SHAIK
KLUR2IP2406110001	NAGESWARA RAO MEDI	STPLIPJ2406210001	SYED VAJHID
KLUR2PJ2406120003	SRINIVASA RAO UBBANA	KLUR2PJ2406260001	SANIKA PULLARAO
KLUR2PJ2406130003	POORNA CHANDRA RAO REPAKULA	STPLIPJ2406260003	SUJATHA EEDULA
		STPLIPJ2406280003	SUJATHA EEDULA

వేలం తేది: 20-12-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.RMR PLAZA,H.NO-5-14-106,1 ST FLOOR,MG ROAD,KOTHAGUDEM-507101.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KTGDMPJ2406030003	MARGAM DILIP	AWRPTPJ2406180001	GUGOLOTHU RATNAM
AWRPTPJ2406050014	KARAM SUKANYA	YLNDUPJ2406190008	UKE SAMMAIAH
AWRPTPJ2406050015	GUDI PALLI RANI	AWRPTPJ2406200002	NAKKA SATHYANARAYANA
AWRPTPJ2406050016	ELURI SRI YAMINI	YLNDUPJ2406220002	PUNEM NARAYANA
AWRPTPJ2406070014	KARAM SUKANYA	YLNDUPJ2406220010	CHEVU HARISH
PLVCHPJ2406100008	POTUMARTHI ASHOK	PLVCHPJ2406240010	VADA RAMULU
AWRPTPJ2406120010	DUGGIRALA VEERAJU	AWRPTPJ2406240007	NAKKA SITARAMUDU
AWRPTPJ2406120011	DAMARAJU SEETHA MAHALAXMI	AWRPTPJ2406240005	JALLIPALLI SRINIVASARAO
		AWRPTPJ2406240012	GUDI PALLI RANI
AWRPTPJ2406120003	KARAM SUKANYA	AWRPTPJ2406270003	LINGISETTI JAGADISH
AWRPTPJ2406120013	PRAGADA VENKATESWARAO	KTGDMPJ2403270001	BHUPATHI YELLAMMA
		YLNDUPJ2406270015	BHUKYA RAVIVARMA
PLVCHPJ2406120005	VADE SRINIVAS	AWRPTPJ2406270002	MADAKAM SRIRAMULU
PLVCHPJ2406120004	SHAIK RAFEE	AWRPTPJ2406280001	DEVARAKONDA SRINIVASA RAO
YLNDUPJ2406130001	KURSAM STALIN		
AWRPTPJ2406140001	GUDI PALLI RANI	PLVCHPJ2406280004	DASARI PADMAVATHI
AWRPTPJ2406140002	LINGISETTI JAGADISH	KTGDMPJ2403290004	BHANU PRAKASH DEBBA
AWRPTPJ2406140009	KOPPARTHI GOVARDHINI	PLVCHPJ2407010006	DASARI PADMAVATHI
AWRPTPJ2406170003	LINGISETTI KUMARASWAMI	YLNDUPJ2407010008	BHAGYALAXMI EESAM
		YLNDUPJ2407010009	BHAGYALAXMI EESAM

వేలం తేది: 20-12-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.16-207, 2వ అంతస్తు,R&B గెస్ట్ హౌస్,మెయిన్‌రోడ్,తొర్రూర్,వరంగల్ జిల్లా టిజి-506163.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MARPDPJ2406030002	MALIKANTI YAKAIAH	MARPDPJ2406210005	PANUGANTI MUNENDAR REDDY
MARPDPJ2406040006	NALAMASA SANDEEP		
MARPDPJ2406050005	BHASKAR SUTHRAPU	MARPDPJ2406220007	JILLA UPPAIAH
MARPDPJ2406050010	DUBAKU LINGYA	MARPDPJ2403220007	RAVINDER NATHI
MARPDPJ2406070017	SRINIVAS JINAKA	MARPDPJ2403220008	VENKANNA VADLAKONDA
MARPDPJ2406070005	BODA HARIDAS	MARPDPJ2406220009	VANKUDOTHU GORI
MARPDPJ2403080006	KANDHAGATLA SRINU	MARPDPJ2406220013	Patla Apparao
MARPDPJ2403090011	BANOTH PADMA	MARPDPJ2406220001	GUGULOTHU RAMUDU
MARPDPJ2406100006	ANNEPARTHI MADHU	MARPDPJ2406240014	GARA YAKENDER
MARPDPJ2406100010	KOMPELLY MAHESH REDDY	MARPDPJ2406250004	SAYYAD JABEER
MARPDPJ2403110014	BHUKYA VEERANNA	MARPDPJ2403260005	DATLA SHEMMAMMA
MARPDPJ2406110008	YAKAIAH KOMPALLI	MARPDPJ2403260013	NUKA VENKANNA
MARPDPJ2406110006	RAJU AJMERA	MARPDPJ2403260012	JINAKA SRINU
MARPDPJ2406120010	ISLAVATH BHAVA SINGH	MARPDPJ2403270006	SUDARSHAN GUNDA
MARPDPJ2406130003	SANJEEVA MERUGU	MARPDPJ2403270005	Pranay Kumar Palli
MARPDPJ2406130006	GOPI BESTHA	MARPDPJ2406280012	BASIPONGU NARESH BABU
MARPDPJ2403130008	ISLAAVATH PAANDU	MARPDPJ2403280008	SAGALA SRIRAMULU
MARPDPJ2406140005	YAKAIAH BASPANGU	MARPDPJ2406290004	VEERANNA DINDIGALA
MARPDPJ2406140006	YAKAIAH BASPANGU	MARPDPJ2406290001	MANGILAL JATOTHU
MARPDPJ2406150006	BASHIPANGU GANGAIAH	MARPDPJ2403300005	GUGULOTHU BHADRU
MARPDPJ2406170012	Chellamalla Saikumar	MARPDPJ2406300008	GUGULOTHU PAVAN CHANDRA
MARPDPJ2406180008	Jatothu Buji		
MARPDPJ2403200006	DASRU AJMEERA	MARPDPJ2404010014	RAVI PASALADI
MARPDPJ2403210001	KOMMU GAVASKAR	MARPDPJ2407010011	SRINU BODA

వేలం తేది: 21-12-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.11-4-12/15, 2వ అంతస్తు,SBI బిల్డింగ్,వైరా రోడ్,ఖమ్మం తెలంగాణ-507002.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MDHR1PJ2406030001	Venkatanarayana Duddukuru	KHMM3PJ2406190012	RAVELLA UMALATHA
WYRA3PJ2406040006	SUGGALA SREENIVASRAO	KHMM3PJ2406190014	RAVELLA UMALATHA
MDHR1PJ2403050001	SHAIK MOGALALI	KHMM3PJ2406190013	RAVELLA UMALATHA
MDHR1PJ2406080003	VENKATESWARA RAO PALAPARTHI	KHMM3PJ2406190011	RAVELLA UMALATHA
		WYRA3PJ2406200008	THELLAPUTTA PRASANNA KUMAR
WYRA3PJ2403090001	SHEIK NAGULMEERA		
KHMM3PJ2406100007	KOTA GOPIKRISHNA	KHMM3PJ2406210003	GUNJULURI NAGARAJU
WYRA3PJ2406110005	VASANTHA ACCHALU	MDHR1PJ2406210003	NUTALAPATI TIRAPATAIAH
WYRA3PJ2403110006	GORAPUDI NARASIMHARAO	KHMMAPJ2403220001	PATERU GOPAIAH
KHMMAPJ2406120009	DERANGULA RAMESH	KHMM3PJ2406220002	VANKUDOTHU NEHRU
WYRA3PJ2406120005	SAYYAD SONDU SAHEB	NLKPLPJ2406220006	THOTA NARASIMHA RAO
WYRA3PJ2406120006	SURABHI NARASIMHA RAO	WYRA3PJ2403230006	EKKIRALA PHANI KUMAR
WYRA3PJ2406120010	SURABHI NARASIMHA RAO	WYRA3PJ2406240003	GINJUPALLI RAGHUNADHA RAO
KHMMAPJ2406120006	THATHA RAVI		
KHMMAPJ2406120007	THATHA RAVI	MDHR1PJ2406240005	CHANDRA SEKHAR BANOTH
WYRA3PJ2406120011	SRIRAMULA PEDDAMMA	WYRA3PJ2406250005	KUNDANAPALLI NARENDRA KUM
WYRA3PJ2406120018	KANNEGANTI SAIKRISHNA		
WYRA3PJ2406120001	TATA NIRMALA	KHMM3PJ2406260005	GOGAM SURESH KUMAR
KHMMAPJ2406120005	THATHA RAVI	KHMM3PJ2406260002	GOGAM SURESH KUMAR
WYRA3PJ2406130012	MEDIPALLI VENKATESWARLU	KHMM3PJ2406260004	GOGAM SURESH KUMAR
		WYRA3PJ2406280005	KARUMANCHI RENUKA
WYRA3PJ2406130002	SHAIK LAL MIYA	MDHR1PJ2406290004	BANOTHU MALLISWARI
WYRA3PJ2403130003	AYILLURI RAJASEKHAR REDDY	MDHR1PJ2406290005	CHANDRA SEKHAR BANOTH
		KHMM3PJ2406290002	PARVEEN
WYRA3PJ2406150001	EKKIRALA NAVEEN	WYRA3PJ2406300001	BANOTHU BICHYA
KHMM3PJ2406150005	SHIVAKRISHNA DHARAMSOTH	WYRA3PJ2406300003	EKKIRALA KRISHNA
		KHMAMPJ2406110002	ANIL KUMAR BETHA
KHMM3PJ2406170003	GUTHUPA RAVI	KHMAMPJ2406120004	SHAIK KHAJA PASHA
WYRA3PJ2406170002	GUNNALA SAI ARAVIND	KHMAMPJ2406180003	NIMMARABOINA KRANTHI KUMAR
KHMMAPJ2406180008	SHAIK SERYTHUN		
WYRA3PJ2406180007	YALAMANDALA ASHOK	KHMAMPJ2406180004	NIMMARABOINA KRANTHI KUMAR
KHMMAPJ2403190007	VEERADASU PAVAN		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ **ఎం.సురేష్ కుమార్** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.12.2024
స్థలం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కొండాపురం యూజీ మైన్‌లోకి వేడి నీళ్లు

- నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి
- ఈ నెల 7వ తేదీ నుంచి 42 లెవల్‌లో నీరు చేరిక
- సత్వర చర్యలు చేపట్టిన అధికారులు

మణుగూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కొండాపురం అండర్ గ్రౌండ్ గనిలోని వేడినీరు చేరింది. దీంతో బొగ్గు ఉత్పత్తిని నిలిపివేశారు. పనిప్రదేశాలకు నీరు చేరడం వల్ల కార్మికులు గనిలోని వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. సీమ్స్‌లో చేరుకున్న నీటిని తొలగించే చర్యలను అధికారులు చేపట్టారు. ఈనెల 7వ తేదీన సహజ సిద్ధంగానే నీరు భూగర్భం నుంచి వచ్చిందని ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్ తెలిపారు.

ఆగిన బొగ్గు ఉత్పత్తి

మణుగూరు ఏరియాలో ఉన్న ఒకే ఒక భూగర్భగని కొండాపురం మైన్. దాదాపు 200 మంది కార్మికులు ఇందులో షిఫ్టుల వారిగా విధులు నిర్వహిస్తుంటారు. ఈ నెల 7వ తేదీన గనిలో 200మీటర్ల లోతులో 42వ లెవల్ వద్ద నీరు ఊట ద్వారా చేరుకుందని అధికారులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే అంతా అప్రమత్తమై ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సత్వర చర్యలు తీసుకున్నట్లు ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతి గౌడ్ తెలిపారు. నీటి ఉధృతి ఎక్కువగా ఉందని, దీంతో వచ్చే నీటిని మైన్ నుంచి బయటికి పంపేందుకు పంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. గత మూడు రోజులగా ఏరియా లోని ఈ గని అధికారులు, కార్మికులు ఇవే చర్యల్లో నిమగ్నమయ్యారని తెలిపారు. రోజుకు ఈ గని ద్వారా సాధించే 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి అంతా నిలిచిపోయిందన్నారు. నీటిని పూర్తిగా తొలగించిన తర్వాత పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని తీయనున్నట్లు పేర్కొన్నారు.

గనిలో వేడినీరు..

మణుగూరు ఏరియాలోని కొండాపురం యూజీ మైన్‌లో 42వ లెవల్‌లో నీరు చేరుకొవడంతో పనులు నిలిచిపోయాయి. భూ గర్భం నుంచి వేడి నీరు క్రమక్రమంగా పెరుగుతూ వస్తోందని సమాచారం. దాదాపు 200 మీటర్ల లోతులో తవ్వకాలు జరుగుతుండగా ఈ ప్రాంతంలో వేడి నీరు బయటికి రావడం ఆరంభమైనట్లు తెలిసింది.

మణుగూరు మండలంలోని పగిడేరు పరిసర గ్రామాల్లో భూమి నుంచి స్వతహాగా మసలిపోతూ ఉండే వేడి నీరు రావాడం ఇక్కడ నిత్యకృత్యమే. అయితే యూజీ మైన్‌లో కూడా వేడి నీరు రావడం కొంత ఆశ్చర్యాన్ని కల్పించింది. ఉబికి వచ్చే వేడి నీటి ఊట గనిలోకి ప్రవేశించి ఉంటుందని కార్మికులు భావిస్తున్నారు. 40 సెల్సియస్ డిగ్రీల వేడితో నీరు ఉన్నట్లు వారు చెబుతున్నారు.

'డబుల్' వంచనకు గురైన ఆశావహులు

ఇండ్లు ఇప్పిస్తామంటూ మూడేళ్ల క్రితం భారీగా అక్రమ వసూళ్లు

రాజకీయ నాయకుల ధనదాహానికి బలైన నిరుపేదలు

భద్రాచలం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామంటూ నిరుపేదల నుంచి లక్షల రూపాయలు వసూలు చేశారు. తీరా రెండు రోజుల క్రితం తహసీల్దారు శ్రీనివాసరావు 117 డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులను ఎంపిక చేస్తూ కలెక్టరుకు పంపిన జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఆశావాహుల్లో ఒక్కసారిగా నిరాశ నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. మూడేళ్ల క్రితం రాజకీయ పార్టీల్లో తిరిగే కొందరు నాయకులు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామంటూ నమ్మబలికి భారీగా డబ్బులను వసూలు చేసినట్లు తెలిసింది. ఒక్కొక్క ఇంటికి రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో పలువురి నుంచి ఒకే ఇంటికి పలువురు నాయకులు డబ్బులు తీసుకొని భరోసా ఇచ్చినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

నిన్నమొన్నటి వరకు లిస్టులో మీ పేరుంది మీ పేరుంది అంటూ నమ్మబలికిన వారు తీరా రెవిన్యూ అధికారులు కలెక్టరుకు పంపిన జాబితాలో గోదావరి ముంపుకు గురువుతున్న అశోక నగర్ కొత్తకాలనీకి చెందిన 42 మందికి, అలాగే క్యాన్సర్, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు వాటిని కేటాయించడంతో చేతులెత్తేసారు. విషయం తెలిసి డబ్బులిచ్చిన ఆశావాహులు సదరు నాయకులకు ఫోన్లు చేస్తుంటే అందుబాటులో లేరని బాధితులు పేర్కొంటున్నారు. సొంత ఇల్లు దక్కుతుందనే ఆశతో రెండు రూపాయలకు వడ్డీకి తెచ్చి డబ్బులు ఇచ్చామని మూడేళ్ల అనంతరం తీరా డబుల్‌బెడ్‌రూంలు కేటాయింపు చోటు చేసుకుంటున్న తరుణంలో అవి దక్కకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. సొంతింటి కల నెరవేర్చుకునేందుకు అప్పులు సైతం చేసి లక్ష రూపాయల నుంచి లక్షన్నర వరకు చెల్లిస్తే చివరకు తమకు రిక్తహస్తం చూపారని పలువురు బాధితులు వాపోతున్నారు. డబ్బులు తీసుకున్న వారు ఆనాడు అధికార పార్టీలో ఉండగా ఇప్పుడు సైతం మళ్లీ అధికార పార్టీ పంచన చేరడం గమనించ దగ్గ విషయం. మరికొందరు నాడు ప్రధాన ప్రతిపక్షంలో ఉండి నేడు అధికార పార్టీలో ఉన్నవారు సైతం ఉన్నారు.

ఇదిలావుండగా, 'మా డబ్బులివ్వండి లేదంటే మీ బండారం బయటపెడతాం..' అంటూ డబ్బులిచ్చి నష్టపోయిన ఆశావాహ బాధితులు సంబంధిత నాయకులకు సోషల్ మీడియా వేదికగా హెచ్చరికలను చేస్తుండటం గమనించదగ్గ విషయం. వారం రోజుల్లో ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే మీ పేరు ఫోను పే చేసిన స్క్రీన్ షాట్లు, రికార్డు చేసిన లిస్టును అన్ని వాట్సప్ గ్రూపుల్లో పెడతామని వారు హెచ్చరిస్తుండటం గమనించదగ్గ విషయం.

రీయింబర్స్‌మెంట్ కోసం

భిక్షాటన

- ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



భిక్షాటన చేస్తున్న విద్యార్థి నాయకులు

ఖమ్మంటౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడం లేదని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గసభ్యుడు ఇటికాల రామకృష్ణ మాట్లాడారు. మూడేళ్లుగా బకాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్ పాటించినా, ప్రభుత్వం స్పందించలేదన్నారు. బకాయిలను విడుదల చేయకుంటే మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, సహాయ కార్యదర్శులు ఎస్‌కే నాగుల్‌మీరా, శివనాయక్ పాల్గొన్నారు.

అంగన్‌వా'డీలా'

- ఏజెన్సీలో తెరుచుకోని కేంద్రాలు
- ఇళ్ల పనుల్లో నిమగ్నమైన చిన్నారులు
- 191 సిబ్బంది పోస్టుల ఖాళీ
- గర్భిణులు, బాలింతలకు అందని పౌష్టికాహారం
- నిద్రావస్థలో ఐసీడీఎస్ అధికారులు

పాల్వంచ రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకోలేకపోవడంతో చిన్నారులు ఇంటి పనులకే పరిమితమవుతున్నారు. ఈ పరిస్థితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 191 గ్రామాల్లో నెలకొంది. చిన్నతనం నుంచే విద్యాభ్యాసంపై దృష్టి సారించేందుకు గ్రామీణ పేద పిల్లల కోసం నెలకొల్పిన అంగన్‌వాడీ కేంద్రాలు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. జిల్లాలో 2,060అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. ఈ సెంటర్లలో 63,284మంది పిల్లలు నమోదయ్యారు. అంగన్‌వాడీ సెంటర్ల పనితీరును పర్యవేక్షించాల్సిన ఐసీడీఎస్ అధికారులు వాటిని బలోపేతం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.



ఇళ్ల వద్ద పనుల్లో పిల్లలు

ఏడాదిగా 191 కేంద్రాల మూత

ఏజెన్సీ ప్రాంతాల్లోని 191 గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నడవడం లేదు. ఏడాది కాలంగా పూర్తిగా మూతపడ్డాయి. 191 మంది అంగన్‌వాడీ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఈ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు వెలవెలబోతున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు లేక చిన్నారులు ఇంటి పనులకే పరిమితమయ్యారు. అంగన్‌వాడీ టీచర్లతోపాటు 957మంది అయా పోస్టులు ఖాళీలు ఉన్నాయి. టీచర్లు, అయా పోస్టులు ఖాళీగా ఉండటంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు రావడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాలు తెర్చుకోలేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు చిన్నతనం నుంచే చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 191కేంద్రాల్లో సుమారు 2,300మంది పిల్లలు పూర్వ ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారు. గిరిజన గ్రామాల్లో చిన్నారులకు కనీస పౌష్టికాహారం కూడా అందడం లేదు. ఇతర అంగన్‌వాడీ కేంద్రాల నుంచి నెలకు ఒకసారి గుడ్లు, పౌష్టికాహార సరుకులను ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు వచ్చి పిల్లలకు ఇచ్చి వెళ్లడం గమనార్హం.

నెలకు ఒక సారే ఆహారం..

అంగన్‌వాడీ టీచర్లు, అయాలు లేని 191 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు నెలకు ఒకసారి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఆరోగ్యశాఖ నిబంధనల ప్రకారం గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రతిరోజు ఆకుకూరలతో పప్పు, ఒక గుడ్డు, 200ఎం.ఎల్ పాలు అందజేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు లేకపోవడంతో ఈ పరిధిలో ఉన్న మహిళలకు సరైన పౌష్టికాహారం అందడం లేదు. పిల్లలతోపాటు చిన్నారులకు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లా అధికారులు ఇప్పటికైనా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, అయా పోస్టులను భర్తీ చేసి ఆ ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను తెరిపించాలని ఏజెన్సీ గిరిజన గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఏడాది కాలంగా నడవని ఎర్రబోడులోని అంగన్‌వాడీ కేంద్రం

పోస్టుల భర్తీ త్వరలో ప్రారంభం

జీకే స్వర్ణలత లెనీనా, ఐసీడీఎస్ జిల్లా అధికారి



జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియ మరో 15రోజుల్లో ప్రారంభం కానుంది. జిల్లాలో 626 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయడంతో ప్రమోషన్ అప్‌గ్రేడ్‌లో కొత్త నిబంధనలు చోటుచేసుకున్నాయి. కొంతమంది అంగన్‌వాడీ టీచర్లు రిటైరవడంతో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వచ్చే నెల లోపు పూర్తిస్థాయిలో భర్తీ చేస్తాం.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- గురుకులాల ఓఎస్‌డీ శ్రీనివాసరెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న గురుకులాల ఓఎస్‌డీ శ్రీనివాసరెడ్డి

రఘునాథపాలెం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని గిరిజన గురుకులాల రాష్ట్ర పర్యవేక్షకుడు(ఓఎస్‌డీ) ఎం శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం రఘునాథపాలెం గిరిజన గురుకులాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు మంచి భవిష్యత్ ప్రణాళికతో చదువుకోవాలని అన్నారు. ఐఐటీ, నీట్ కోచింగ్ పొందుతున్న విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి, వైస్ ప్రిన్స్‌పాల్ మిట్టపల్లి నర్సింహారావు పాల్గొన్నారు.

శ్రీరామ నిలయంలో మరమ్మతులు

భద్రాచలం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనిలయం సదనంలో వసతి గదులకు మరమ్మతులను చేపడుతున్నారు. కొన్నేళ్లుగా వసతి గదుల తలుపులు విరిగిపోవడం, స్విచ్‌బోర్డులు, దర్వాజాలు చెదలు పట్టడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా పాడవడం వంటివి చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో రూ.10 లక్షలతో మరమ్మతులను దేవస్థానం అధికారులు చేపట్టారు. వైకుంఠ ఏకాదశి నాటికి 64 గదులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఈ సమయంలో చెదలు పట్టకుండా కొత్త తలుపులు, దర్వాజాలు, కిటికీలు, కిటికీ తలుపులు స్విచ్ బోర్డులు, మరుగుదొడ్లకు మరమ్మతు పనులను వేగంగా చేపడుతున్నారు. శ్రీరామ నిలయానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి భక్తులకు అందుబాటులోకి తేనున్నారు.

డబ్బుల చెల్లింపులో మెలికలు

- విత్తన కంపెనీలు మాట మార్చడంపై రైతుల ఆగ్రహం
- విత్తన మొక్కజొన్నను దున్నేస్తున్న వైనం
- వైరా మండలంలో 2వేల ఎకరాల్లో విత్తన మొక్కజొన్న సాగు

వైరా, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలోని పలు గ్రామాల్లోని రైతులు తాము సాగుచేసిన విత్తన మొక్కజొన్న పైరును తొలగిస్తున్నారు. సంబంధిత విత్తన కంపెనీలు తమకు ఏవిధంగా సహకరించటం లేదనే భావనతో తర్వాత నష్టపోయే కంటే ఆదిలోనే నష్టపోయేందుకు రైతులు సిద్ధపడ్డారు. దానిలో భాగంగా నెలరోజుల కిందట వేసిన విత్తన మొక్కజొన్న పైరును ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. మండలంలో దాదాపు వెయ్యి నుంచి రెండువేల ఎకరాల్లో విత్తన మొక్కజొన్న సాగుచేశారు. సంబంధిత విత్తన కంపెనీలతో అగ్రిమెంట్ లేకుండా సాగుచేయవద్దని ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏవో మయాన్ మంజూఖాన్ ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతులను అప్రమత్తం చేశారు.

అయినప్పటికీ రైతులు అధికారుల సూచనలు, హెచ్చరికలను పరిగణలోకి తీసుకోకుండా విత్తన మొక్కజొన్న సాగుచేశారు. దుక్కులు, విత్తనానికిగానూ మొదట రూ.20వేలు, పైరు మొలకెత్తిన నెలరోజులకు రెండో విడతగా రూ.20వేల చొప్పున ఎకరం ఒక్కింటికి చెల్లిస్తామని రైతులను కొన్ని కంపెనీల వారు నమ్మించారు. తాము తెల్లకాగితాల మీద గ్యారంటీ ఇస్తామని నమ్మబలికారు. తీరా రూ.20వేలు ఇచ్చి రైతులతో విత్తన మొక్కజొన్న సాగుచేయించిన కంపెనీలు నెలరోజుల తర్వాత కూడా రెండోవిడత రూ.20వేలు ఇచ్చేందుకు కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా పంట దిగుబడి మేరకు గ్రేడ్ల వారీగా మొత్తంగా ఎకరం ఒక్కింటికి రూ.80వేలు, రూ.90వేలు చెల్లిస్తామని మొదట చెప్పిన కంపెనీలు ఇప్పుడు మాట మార్చి దిగుబడి మేరకే డబ్బు చెల్లిస్తామని చెపుతుండటంతో రైతుల్లో తీవ్ర అనుమానాలు చోటుచేసుకున్నాయి.

అంతేకాకుండా విత్తన రకాల్లో తేడాల వలన మొదట్లోనే తెగుళ్లు కూడా సోకాయి. గత రెండేళ్ల నుంచి విత్తన కంపెనీలు రైతులను ఇబ్బంది పెడుతున్న వ్యవహారాలను గుర్తించిన రైతులు ఈ ఏడాది తమ పరిస్థితి కూడా అంతే ఉంటుందనే భావనతో పలు గ్రామాల్లోని రైతులు విత్తన మొక్కజొన్న పైరును తొలగిస్తున్నారు. సాధారణ మొక్కజొన్నను సాగుచేసుకుంటామని సంబంధిత రైతులు చెపుతున్నారు.

కరెంటుషాక్‌తో రైతు దుర్మరణం



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

(5వ పేజీ తరువాయి)

5 ఎకరాల మాగాణి సాగు చేస్తున్నట్లు, ప్రస్తుతం మొక్కజొన్న ప్రారంభ దశలో ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ నాగుల్‌మీరా పరిశీలించి ప్రాథమిక వివరాలు సేకరించారు. 11 కేవీ విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ఉన్నాయని అనేక సార్లు సమీప రైతులు, గ్రామస్తులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం కారణంగానే ఘటన జరిగిందని బంధువులు తెలిపారు.

వరుస ఘటనలు

చింతకాని మండలంలో వరుసగా విద్యుత్ ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నెల క్రితం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతు గూని ప్రసాద్ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా చనిపోతే బాధ్యులైన వారిపై ఉన్నతాధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. అంతకు ముందు నరసింహాపురం గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ జల్లి రాము విద్యుత్ వైర్లు సరిచేసే క్రమంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్నా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడటంలేదు.

పరిహారం.. పరిహాసం

(5వ పేజీ తరువాయి)

భూమికి పరిహారం, భూమిని కూడా అటవీ శాఖకు అందించారు. కానీ రైతులకు అందించాల్సిన పరిహారం మాత్రం నేటికీ అందించలేదు. పరిహారం కోసం ఊట్లపల్లి, నల్లబాడు, వేదాంతపురం, రామన్నగూడెం, మల్లాయిగూడెం, వినాయకపురం, దబ్బతోగు ప్రాంతాలకు చెందిన సుమారు 120మంది రైతులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

కొత్తచట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి

వరద కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు 2008 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించారు. అది కూడా నామమాత్రంగానే ఉంది. అయితే పరిహారం చెల్లింపులు ఆలస్యం కావటంతో గిరిజన రైతులు తమకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. కాలువ కోసం ఎంతో విలువైన భూములను ఇచ్చామని, అదే రీతిలో తమకు పరిహారం అందించాలని కోరుతున్నారు. కనీసం ఎకరానికి రూ.8లక్షలైనా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తాము అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, ప్రభుత్వాలు మారినా ప్రయోజనం లేకుండా పోయిందని బాధిత రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా కొందరు రైతులు తమకు మెరుగైనా పరిహారం అందించాలని కోరుతూ కోర్టులో కేసు వేసినట్లుగా సమాచారం.

నిలిచిపోయిన కాలువ పనులు

ప్రస్తుతం వెంకమ్మ చెరువు వరద కాలువ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. కాలువలో భూమి పోయిన రైతులు తమకు పరిహారం అందిస్తేనే పనులు సాగనిస్తామని తెగేసి చెబుతున్నారు. దీంతో అధికార యంత్రాంగం కూడా ఏంచేయాలో తెలియక పనులను నిలిపేసింది. బాధిత రైతులకు పరిహారం అందిస్తేనే కాలువ పనులు ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతాయని నీటిపారుదలశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు. పాలకులు తక్షణమే స్పందించి వెంకమ్మ చెరువు వరద కాలువ బాధిత రైతులకు పరిహారం అందించి కాలువ పనులు పూర్తి చేయించాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.

భూమిపోయినా పరిహారం అందలేదు

మడకం కన్నారావు, రామన్నగూడెం



వెంకన్న చెరువు వరద కాలువ కింద భూమి పోయింది. భూమి పోయినా పరిహారం వస్తుందనుకుంటే అదీ లేదు. ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని వేడుకుంటున్నాం. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

అదిగో ఇదిగో అంటున్నారు

గడ్డం వెంకటస్వామి, నల్లబాడు



కాలువ నిర్మాణంలో 80సెంట్ల భూమి పోయింది. కాలువ నిర్మాణం వల్ల మట్టి పొలాల్లోనే ఉంది. కేవలం తవ్విన దానికే పరిహారం ఇస్తామన్నారు. కాలువ మట్టిని తీసుకుంటామంటే వద్దంటున్నారు. పోయిన భూమికైనా పరిహారం ఇస్తారనుకుంటే అదీ లేదు. ఎపుడు అడిగినా 'అదిగో ఇదిగో' అంటున్నారే తప్ప పరిహారం మాత్రం ఇవ్వటంలేదు. అధికారులు తక్షణమే మాకు పరిహారాన్ని ఇవ్వాలి.

కొత్తచట్టం ప్రకారమే పరిహారం అందించాలి

మడకం నాగేశ్వరరావు, ఆదివాసీ నాయకుడు



వరద కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన పేద గిరిజనులకు నూతన భూసేకరణ చట్టం ప్రకారమే పరిహారం అందించాలి. పరిహారం కోసం అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులను కలిశాం. కానీ ఫలితం లేదు. పరిహారం రాకపోవటంతో అనేకమంది గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిహారం వచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం.

నకిలీపత్రాలతో 'కల్యాణలక్ష్మి'కి ఎసరు

(5వ పేజీ తరువాయి)

పరిశీలిస్తే ఆ రేషన్‌కార్డు డేటా నాట్‌ఫౌండ్‌గా చూపిస్తోంది. వైరా ప్రభుత్వ హైస్కూల్లో 2021లో 10 జీపీఏతో పదోతరగతి పాసైనట్లు, ఆమె ఇక్కడే చదివినట్లు ఉన్న నకిలీ మెమో, టీసీని కూడా దరఖాస్తుకు జత చేశారు. పదోతరగతి మెమో, టీసీ మీద ఉన్న అడ్మిషన్ నెంబర్ 1875 దుగ్గిరాల వంశీకి చెందినదని ప్రభుత్వ హైస్కూల్ రికార్డుల్లో స్పష్టంగా ఉంది.

ఈ ఏడాది అక్టోబరు నాలుగో తేదీన వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమ్లానాయక్, రోహిణి వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు దరఖాస్తుకు ధ్రువపత్రాన్ని జతచేశారు. పెళ్లి ఫొటోతోపాటు ఈ ఏడాది నవంబరు 11న వైరా డీసీసీబీ బ్రాంచ్‌లో రోహిణి తల్లి తెరిచిన బ్యాంకు ఖాతా పుస్తకాన్ని కూడా దరఖాస్తుకు జతచేశారు. మధిరకు చెందిన అసిస్టెంట్ సివిల్ సర్జన్ సంతకంతో ఒక ధ్రువపత్రాన్ని, అలాగే వైరా మునిసిపాలిటీలోని చైర్మన్ తర్వాత స్థానంలోని ఒకరి సంతకంతో ఉన్న తొలి వివాహ ధ్రువీకరణ పత్రాన్ని, గ్రామపెద్దలు ఐదుగురు సాక్షులుగా ఉన్నట్లు పేర్కొన్న ఒక ధ్రువపత్రాన్ని దీనికి జతచేశారు. చివరికి రెవెన్యూ కార్యాలయంలో ఈ ఏడాది నవంబరు 11వతేదీన రూ.1.90 లక్షలకు ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకున్నట్లు జతచేశారు. మొత్తంగా బ్యాంకు ఖాతా మినహా మిగిలినవన్నీ నకిలీ ధ్రువపత్రాలుగా భావిస్తున్నారు.

రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు

వైరా గిర్దావర్ మొదలుకొని తహసీల్దార్ వరకు ఈ ధ్రువపత్రాలను నిజమైనవిగా భావించి కల్యాణలక్ష్మి మంజూరుకు సిఫారసు చేశారు. సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కార్యాలయానికి సిఫారసు చేసిన జాబితా వచ్చింది. ఆ సమయంలో కార్యాలయ ఇన్‌చార్జ్‌గా ఉన్న గుగులోతు రాము ఈ నకిలీని కనిపెట్టారు. 14వ వార్డులోని తమ ఇంటి పక్కనే ఇస్లావత్ రోహిణి ఉన్నట్లు ఆధార్‌కార్డు బయటపడటంతో నకిలీ బాగోతం వెలుగుచూసింది. వెంటనే ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో ఉన్న కల్యాణలక్ష్మి దరఖాస్తు, జతపరిచిన ధ్రువపత్రాలను పరిశీలించగా నకిలీ బాగోతం నిర్ధారణ అయింది. రెవెన్యూ అధికారులు, సిబ్బంది 14వ వార్డులో విచారించగా అక్కడ పేర్కొన్న ఇంట్లో కానీ, మరో ఇంట్లో కానీ రోహిణి కుటుంబం ఉన్న ఆచూకీ లభ్యం కాలేదు. దరఖాస్తుకు ఉన్న రేషన్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించగా అవి నకిలీవిగా తేలింది. ప్రభుత్వ హైస్కూల్లో పదోతరగతి మెమో, టీసీని పరిశీలించగా అవీ ఫేక్‌గా బయటపడింది. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జ్ రాము, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు ఆర్డీవో కార్యాలయానికి సమాచారం ఇచ్చి రోహిణికి కల్యాణలక్ష్మి మంజూరు కాకుండా పెండింగ్‌లో పెట్టించారు.

కొన్నేళ్లుగా విచ్చలవిడిగా నకిలీలు

కొణిజర్ల మండలం అంజనాపురానికి చెందిన ఒక యువకుడు ఏడాది కిందట వైరా మండలం కనకగిరి సిరిపురంలోని మీసేవ కేంద్రంలో పనిచేశాడు. ఆ సమయంలో వివిధ అవసరాల కోసం పలు గ్రామాలకు చెందిన వారు తన దగ్గరకు వచ్చినప్పుడు రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డుల ఎక్స్‌రాక్స్‌లు తీసుకొని ఆతర్వాత తన నకిలీ వ్యవహారాలకు ఉపయోగించాడనే చర్చ నడుస్తోంది. ఈ విషయమై తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావును వివరణ కోరగా నకిలీ పత్రాలపై వైరా పోలీసులకు ఫిర్యాదు చేశామని వెల్లడించారు. ఇదిలా ఉంటే ఈ నకిలీ వ్యవహారంపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది కూడా వేరుగా వైరా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సందడిగా ముగిసిన సైన్స్‌ఫెయిర్

(5వ పేజీ తరువాయి)

ఐ.బృందా న్యూఇరా పాఠశాల, ఎస్‌కే సల్మాన్ ట్రినిటాట్స్ పాఠశాల,

సీనియర్స్ విభాగం:

బి ప్రణయ్, జడ్పీహెచ్‌ఎస్ బురదరాఘువాపురం, టి.సత్యసాయి వివేకానంద ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాల, పి.విశాల్ జడ్పీహెచ్‌ఎస్ బురదరాఘవపురం, పి.అఖిల నయబజార్ పాఠశాల, కె.మహిత జడ్పీహెచ్‌ఎస్ బురదరాఘవపురం, బి.నవదీప్ జడ్పీహెచ్‌ఎస్ బురదరాఘవపురం పాఠశాల

ఇన్‌స్పైర్ విభాగంలో...

పి.విశాల్‌రెడ్డి నిర్మల్ హృదయ్ పాఠశాల ఖమ్మం, వి.విష్ణుషణ్ముక్ త్రివేణి టాలెంట్ పాఠశాల, డి.సింధూర టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్ కూసుమంచి, సిహెచ్. అన్విత రెజోనెన్స్ శ్రీనగర్‌కాలనీ, శివరామ్ జెడ్పీహెచ్‌ఎస్ తనికెళ్ల, భవ్యశ్రీ ప్రభుత్వ పాఠశాల మధిర, ఎస్.ప్రియ జెడ్పీహెచ్‌ఎస్ చెన్నారం, పి.మనోజ్ బాలభారతి విద్యాలయం తల్లాడ, టి.అజయ్ బాలభారతి విద్యాలయం తల్లాడ, సిహెచ్.జగదీష్ జెడ్పీహెచ్‌ఎస్ మధిర (ఎల్లురు) ఎస్.సిద్ధార్థ జవహర్ దేవ్ సింగరేణి, జి.రెస్మిత క్రియేటివ్ పాఠశాల ఖమ్మం.



విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో

ఇదిలావుండగా, సైన్స్‌ఫేర్, ఇన్‌స్పైర్‌లో మొత్తం 546 ఎగ్జిబిట్లు ప్రదర్శించగా అందులో 100కు పైగా ఎగ్జిబిట్లు నామమాత్రంగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కేవలం అట్టముక్కలతో, మట్టి, మెక్కలతో తూతూమంత్రంగా ఎగ్జిబిట్లు తయారుచేసినట్లుగా కనిపించింది. ఉపాధ్యాయులు సరైన విధంగా సంసిద్ధం చేయకపోవడం వల్లే ఎగ్జిబిట్లలో నాణ్యత కనిపించలేదని అంటున్నారు. పాఠశాలల్లో సైన్సు టీచర్లు కేవలం పాఠాలు చెప్పడం వరకే పరిమితం అవుతున్నారని, విద్యార్థులను ప్రయోగాల వైపు మళ్లించడం లేదనడానికి రెండురోజుల పాటు జరిగిన సైన్స్‌ఫెయిరే నిదర్శనమని పలువురు వ్యాఖ్యానించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా జరపాలి


ఆర్డీవోతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

» మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి నియోజవర్గంలో పలు గ్రామాల్లో కల్లాలో ఉన్న ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏరుగట్ల రైతుల తరుపున ఆయన కల్లూరు ఆర్డీవోను కలిశారు. ఈ సందర్భంగా సండ్ర విలేకరులతో మాట్లాడారు. పెనుబల్లి మండలం ఏరుగట్లలో గత 45 రోజులుగా కల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు చేయకుండా కొంత మంది రాజకీయ నాయకులు అడ్డగిస్తున్నారని, ఇది ఎంత మాత్రం తగదన్నారు. రైతుల ధాన్యం కొనుగోలులో కొంతమంది రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రైతులు అమ్ముకునేందుకు సిద్ధంగా ఉండగా, రాజకీయంగా ఒక నాయకుడు తమకు అందుబాటులో ఉండేలా కేంద్రాన్ని రామచంద్రపురం దగ్గరకు తరలించడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో కొంతమంది నాయకులు అరాచక పద్ధతి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఏరుగట్లలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవోను కోరారు. దీంతో స్పందించిన ఆర్డీవో ఏరుగట్లలో రైతుల ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సమస్యలపై కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆర్డీవోల దృషికి తీసుకొవెళ్లిన సండ్రకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కనగాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మణుగూరు టౌన్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని బాంబే కాలనీలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ మేడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందుకు చెందిన బొట్ల సునీల్‌కుమార్(30) బాంబే కాలనీలో ఉంటున్న తన అన్న వినోద్ కుమార్ వద్దకు వారం రోజుల కిందట వచ్చాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నాడు, మృతుడి తండ్రి రామచందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

డెంగ్యూ జ్వరంతో యువతి మృతి


శరణ్య

మణుగూరు, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మణుగూరు మండలంలోని విప్పల సింగారం గ్రామానికి చెందిన గంజాయి శరణ్య(17) డెంగ్యూ జ్వరంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన గంజాయి శంకర్ కుమార్తె శరణ్య జ్వరంతో గత వారం రోజుల నుంచి ఇబ్బంది పడుతోంది. స్థానిక ప్రయివేటు ఆసుపత్రిలో తర్వాత భద్రాచలం ఆసుపత్రిలో వైద్య సేవలందించారు. అయినా కూడా జ్వరం తగ్గకపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందింది.

ఉద్యోగం నుంచి తొలగించారని ఆందోళన

» సోషల్ వెల్ఫేర్ మహిళా కళాశాల ఎదుట మహిళ బైఠాయింపు


కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న ఉష

పాల్వంచ, డిసెంబరు 10 ఆంధ్రజ్యోతి : తనను అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించారని ఓ మహిళ కళాశాల ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టింది. మంగళవారం జరిగిన ఈ సంఘటన పాల్వంచలో చర్చనీయాంశంగా మారింది. పాల్వంచ పట్టణ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో వాచ్‌మెన్‌గా గతంలో పని చేసిన జినుగు ఉష తనకు న్యాయం చేయాలని కళాశాల ఎదుట కూర్చుని నిరసన వ్యక్తం చేసింది. తాను నెల 15 రోజులు పార్ట్‌టైం వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించానని, ఇప్పుడు తన స్థానంలో ప్రిన్సిపాల్ ఉద్దేశ్యపూర్వకంగా వేరే వారిని విధుల్లోకి తీసుకున్నారని ఆరోపించింది. తనను అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా గుర్తించడానికి సదరు ప్రిన్సిపాల్ రూ.మూడు లక్షలు డిమాండ్ చేసిందని, ఆమె అడిగిన డబ్బులు ఇస్తానని చెప్పినా తనకు అన్యాయం చేసిందని ఆరోపించింది. పార్ట్‌టైం ఉద్యోగులను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆదేశాలున్నా వాటిని ప్రిన్సిపాల్ పట్టించుకోకుండా ఆదే కళాశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అటెండర్ భార్యకు తన ఉద్యోగాన్ని ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేసింది. తాను పని చేసిన పనిదినాలకు కూడా జీతం ఇవ్వలేదని, న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేసింది.

ప్రిన్సిపాల్ స్వరూపరాణి...ఉష తమ కళాశాలలో పార్ట్‌టైం వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించిన మాట వాస్తవం. కానీ వారిని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించే పని నాదు కాదు. నేను ఈ విషయంలో ఆమెను డబ్బులు ఇవ్వమని అడగలేదు.

రుణమాఫీ పూర్తిస్థాయిలో అందించాలని
సీఎం రేవంత్‌రెడ్డికి రైతుల లేఖలు

బోనకల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రైతులకు రూ.రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదంటూ మండలంలోని తూటికుంట్ల గ్రామంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు లేఖలు రాయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో రుణమాఫీ కోసం లక్షమంది రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అసత్యప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, దొండపాటి నాగేశ్వరరావు, తుళ్లూరి రమేష్, కిలారు సురేష్, గుమ్మా ముత్తారావు పాల్గొన్నారు.

వ్యవసాయ నిపుణుల కర్మాగారం

» మూడున్నర దశాబ్దాలుగా ప్రత్యేకత చాటుతున్న అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల
» 35 ఏళ్లలో 2,500 మందికి విద్యాబోధన » అధునాతన మౌలిక వసతులతో 250 ఎకరాల్లో విస్తరించిన విద్యాసంస్థ

మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో కొలువుదీరిన ఆ విద్యాసంస్థ ఉన్నత ప్రమాణాలతో విద్యాగంధాలను పంచుతోంది. వ్యవసాయరంగానికి మెరికల్లాంటి నిపుణులను అందిస్తూ అటు పంటల ఉత్పత్తికి, ఇటు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందిస్తోంది. దాదాపు 250 ఎకరాల్లో విస్తరించిన ఈ కళాశాల విద్యార్థులకు కేవలం అకడమిక్ పాఠాలనే కాక, వారిలోని వివిధ రకాల ప్రతిభా నైపుణ్యాలను వెలికితీసే విధంగా అనేకరకాల కార్యక్రమాలను చేపడుతోంది. 35 ఏళ్ల క్రితం నాటి సీఎం ఎన్టీఆర్, అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఏర్పాటైన ఈ కళాశాల దినదినప్రవర్థమానమవుతూ వ్యవసాయవిద్యలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటోంది. అదే అశ్వారావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అనుబంధ వ్యవసాయ కళాశాల.



అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల

అశ్వారావుపేట, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 1989లో 254.24 ఎకరాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా వ్యవసాయ కళాశాలను ప్రారంభించారు. 1989లో 30 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాల ప్రస్తుతం 420 మంది విద్యార్థులతో నడుస్తుంది. నాలుగు సంవత్సరాల బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను అందిస్తున్న ఈ కళాశాల నుంచి గత 35 ఏళ్లలో దాదాపు 2,500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేశారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్న హాయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఇక్కడ వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఆ మేరకు ప్రభుత్వం భూమిని కేటాయించి అనేక పరిశోధనలకు నాంది పలికారు. అప్పటినుంచి ఉమ్మడి రాష్ట్రానికి అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల తలమానికంగా మారింది. 30 మందితో ప్రారంభమైన ఈ కళాశాల ప్రస్తుతం ఏటా 420 మంది విద్యార్థులకు బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను అందిస్తుంది.


పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు

నైపుణ్యాల అభివృద్ధి

కళాశాలలో విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి పరిచే విధంగా అనేక చర్యలు చేపట్టడం జరిగింది. గ్రీన్ క్లబ్, టాక్ క్లబ్, సోషల్ క్లబ్, ఇన్నోవేషన్ సెల్, జేఆర్ఎఫ్ సెల్ మొదలైన వాటి ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుంటారు. రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కలిగిస్తూ అందరి మన్నలను పొందుతుంది.

పూర్వ విద్యార్థుల ఘనత

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థుల్లో అనేక ఉన్నత స్థాయిల్లో, జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో స్థిరపడ్డారు. ఇప్పటి వరకు మొత్తం 2,500 మంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివారు. వీరిలో 170 మంది వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగాలలో చేరారు. 142 విద్యార్థులు పీజీ ప్రోగ్రామ్ కోసం ఎస్ఏయూలలో చేరారు. 112మంది జేఆర్ఎఫ్, జేఆర్ఎఫ్ యేతర కోట కింద చేరారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ఈ కళాశాల విద్యార్థులు 20 బంగారు పతకాలు సాధించారు.

1989 బ్యాచ్‌కి చెందిన వై. నాగిరెడ్డి ఐపీఎస్ అధికారిగా, 1990బ్యాచ్‌కి చెందిన వి.వెంకటరమణ కెనడాలో సైంటిఫిక్ ఫ్యాకల్టీ మెంబర్‌గా పనిచేస్తున్నారు. 1991వ బ్యాచ్‌కు చెందిన బి.ఠాగూర్ వర్మ ఏపీ గ్రూప్-1 అధికారిగా ఎంపికయ్యారు. అశోక్ కుమార్, ఎస్.హరికృష్ణ రెడ్డి ఇక్రిసాట్‌లో సీనియర్ శాస్త్రవేత్తలుగా పనిచేస్తున్నారు. తాటి కిరణ్ కుమార్ ఆర్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. మరి కొంత మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, వ్యవసాయ అధికారులుగా, ఉద్యాన అధికారులుగా పనిచేస్తున్నారు. ఇక కళాశాలకు చెందిన ఏడుగురు అధ్యాపకులు పది మరిటోరియస్ అవార్డులను అందుకున్నారు. పలు ప్రఖ్యాత జర్నల్స్‌లో ఆర్టికల్స్‌ను రాశారు. గెస్ట్ లెక్చరర్లు ఇచ్చారు. టీవీ, రేడియో ప్రోగ్రామ్‌లను అందించారు. పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడంలో ప్రిన్స్‌పల్, కో ఇన్వెస్టిగేటర్లుగా వ్యవహరించారు.

అత్యున్నత స్థాయి సదుపాయాలు

కళాశాలలో అత్యున్నత స్థాయి మౌలిక వసతులను కల్పించారు. కళాశాలలో విద్యార్థులను విజయవంతమైన వ్యవస్థాపకులుగా అభివృద్ధి చెందడానికి వైజ్ఞానాన్ని, శిక్షణ, నైపుణ్యాలను అందించేందుకు సుస్థిర పరిశోధన ఫలితాలను వ్యాప్తి చేసే దిశగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

వివిధ రకాల క్షేత్రాలు

కళాశాలలో విద్యార్థులతో పాటు రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ రకాల పంటలను వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తుంటారు. వరి, పత్తి, మొక్కజొన్న, చెరుకు, అరటి, బొప్పాయి, పప్పు ధాన్యాలు పంటల ఉత్పత్తి, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మామిడి రకాలు, విదేశీ మామిడి రకాలను, కొబ్బరిలో అంతర పంటలుగా అల్లం, కోకో, వక్క పంటలు, స్పైసెస్ మొక్కలను పెంచుతున్నారు. ప్రాక్టికల్స్ నిర్వహించడానికి, ఏఈఎల్‌పీ యూనిట్స్ నిర్వహణకు వ్యవసాయ క్షేత్రాలను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు. హార్టికల్చర్ గార్డెన్‌ను కూడా అభివృద్ధి చేశారు.

సంప్రదాయ కార్యక్రమాలు...

వ్యవసాయ కళాశాలలో విద్యాబోధనతో పాటు వివిధ రకాల సంప్రదాయ, ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కళాశాలలో మూడు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం నాలుగో సంవత్సరం విద్యార్థులు దత్తత తీసుకున్న గ్రామాలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తుంటారు.

మారిన అశ్వారావుపేట దశ

ఆనాటి పాలకుల ముందు చూపు నేటి తరం అభివృద్ధికి ఎంతో దోహదం చేసిందనడంలో అతిశయోక్తి లేదు. కళాశాల ఏర్పాటుతో అనుబంధంగా ఉద్యాన పరిశోధన, అటవీ పరిశోధన, సెరికల్చర్, కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రం ఎన్నో కేంద్రాలు ఏర్పడ్డాయి. శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండటంతో అవసరమైన సాంకేతిక సలహాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ఈ ప్రాంతం వ్యవసాయ విధానంలోనే సమూలమైన మార్పులు వచ్చాయి. పామాయిల్ తోటలు, కొబ్బరి, సపోట, కూరగాయలు, జామ, కోకో, జాజి, వక్క, సుగంధ ద్రవ్యాల తోటలు, మామిడి, జామ, కొబ్బరి వంటి నర్సరీలు ఏర్పాటుతో ఈ ప్రాంతం పచ్చగా మారిపోయింది. అధునాత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, సాగులో కొత్త విధానాలు, యాంత్రీకరణలో ముందంజలో ఉన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీలు ఏర్పాటుతో నిరుద్యోగులకు అవకాశం ఉపాధి దొరుకుతుంది. రాష్ట్రానికే వ్యవసాయంలో ఆదర్శంగా ఈ ప్రాంతం విరాజిల్లుతుంది.

ముక్కోటి పనులు
సకాలంలో పూర్తి చేయాలి

» గోదావరి ఒడ్డున 9న ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు
» ముక్కోటి ఏర్పాట్ల సమీక్షలో భద్రాద్రి కలెక్టర్ జితేష్ విపాటిల్


మాట్లాడుతున్న కలెక్టర్

భద్రాచలం, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పనులు సకాలంలో పూర్తి చేయాలని భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి.పాటిల్ స్పష్టం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. భద్రాచలంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మహోత్సవ ఏర్పాట్లు, పర్యవేక్షణకు భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీసు శాఖ చేపట్టాలన్నారు. లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించాలని ఆర్డీవోకు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం, పర్ణశాలల్లోని ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించాలని, ఉత్సవాలను వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని, హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ తూనికలు కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ సెక్టారుకు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. అలాగే కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

గోదావరి ఒడ్డున 9న ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

జనవరి 9న జరిగే స్వామి వారి తెప్పోత్సవం సమయంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు హైదరాబాద్ నుంచి ప్రతిభగల కళాకారులు రానున్నారని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈసారి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కిన్నెరసానిలో పుట్టి ప్రయాణం, కాటేజీల నిర్మాణం చేపడతామని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డీవో దామోదర్‌రావు పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో కథాంతరంగం

» ఖమ్మంలో ఈస్థటిక్స్‌స్పేస్ పురస్కారాల ప్రదానం

ఖమ్మంసాంస్కృతికం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) ఈనెల 14,15 తేదీల్లో ఖమ్మంలో కథాంతరంగం కార్యక్రమం, ఈస్థటిక్స్ స్పేస్ పురస్కారాల ప్రదానోత్సవం జరుగనుంది. స్థానిక ఎస్సెస్పీ క్యాంపులోని డీపీఆర్సీ బిల్డింగ్‌లో రెండు రోజుల పాటు అయిదు సెషన్లుగా జరిగే కథాంతరంగంలో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వర్థమాన, ప్రముఖ కథా రచయితలను ఆహ్వానించారు. అయిదుగురు రచయితలు ఒకో బృందంగా కథపై చర్చ జరుపుతారు. కథా చర్చలతోపాటు మరో అయిదుగురు సాహితీవేత్తలు ఆ కథలను విశ్లేషిస్తారు. కథలపై చర్చ కోసం పది క్లాసిక్ కథలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం ముగింపుగా 15వ తేదీ సాయంత్రం ఈస్థటిక్స్ స్పేస్ 2024- సాహిత్య పురస్కారాలను అందజేస్తారు.

కవిత్వ విభాగంలో పురస్కారాలు..

కవిత్వ విభాగంలో ప్రముఖ కవి జూకంటి జగన్నాథం రచించిన ఒకచాయ్ నాలుగు మెసేజీలు అనేకవితా సంపుటికిఈస్థటిక్స్ పురస్కారం అందిస్తారు. తెలుగు వెంకటేష్ రచించిన కబోధి చేపల కబుర్లుఅనే కవితా సంపుటికి, కోట శశిశ్రీ రచించిన అనుమంద్రం కవితా సంపుటిలకు ప్రత్యేక పురస్కారం, ఆచార్య ఎస్ గోపీ రచించిన క్రియా ఒక జీవన లయ కవితా సంపుటికి విశిష్టపురస్కారం అందించనున్నారు..

కథల విభాగంలో..

కథల విభాగంలో.. ప్రథమ బహుమతి కేవీ మన్ ప్రీతమ్ రచించిన నూరేళ్ల మోసే తల్లి కథకు, ద్వితీయ బహుమతి సయ్యద్‌గఫార్ రచించిన న్యూ బాబాయిజంకు, తృతీయ బహుమతి కరీం రచించిన ఝుజాకు ఇవ్వనున్నారు. వీరితోపాటు మరో ఎనిమిది మందికి సాధారణ బహుమతులు అందిస్తారు. బహుమతి పొందిన కథలతో రూపొందించిన కథా సంకలనాన్ని ఆవిష్కరిస్తారు.

సకల హంగులతో
సైనిక సంక్షేమ కార్యాలయం

» సుమారు రూ. 2.5 కోట్లతో ఖమ్మంలో మూడంతస్తుల నిర్మాణం పూర్తి
» ఈసీహెచ్ఎస్ హాస్పిటల్ సేవలు కూడా అందుబాటులోకి
» త్వరలో ఆర్మీ సీఎస్‌డీ క్యాంటీన్, ఆనందం వ్యక్తం చేస్తున్న మాజీ సైనికులు



ఖమ్మంమార్కెట్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): నగరంలో ఎట్టకేలకు సైనిక సంక్షేమ కార్యాలయానికి సొంత భవన నిర్మాణ కల నెరవేరుతోంది. సుమారు రూ2.5కోట్లతో మూడంతస్తుల కార్యాలయాన్ని నిర్మించారు. త్వరలోనే అధికారికంగా ప్రారంభించనున్నారు. ఎన్నో ఏళ్లుగా అద్దె భవనాల్లో చాలీ చాలని ఇరుకు గదులతో ఆఫీస్ కార్యకలాపాలను సిబ్బందికి నెట్టుకొచ్చారు. ఇప్పటి వరకు అద్దె గదులలో ఇబ్బందులు పడ్డ ఉమ్మడి ఖమ్మ జిల్లాలోని మాజీ సైనికులకు నూతన కార్యాలయం అందుబాటులోకి రానుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈసీహెచ్ఎస్ హాస్పిటల్ సేవలు కూడా ..

దేశ రక్షణలో ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సు సిబ్బందికి, మాజీసైనికుల కుటుంబాలకు ఏదైనా అనారోగ్యం సంభవిస్తే ఉచితంగా నిపుణులైన డాక్టర్లచే ఆరోగ్య సేవలు పొందేందుకు ఈసీహెచ్ఎస్ హాస్పిటల్ సేవలు సైతం అందుబాటులోకి వచ్చాయి. అంతే కాకుండా అంబులెన్స్ వాహనాన్ని సైతం ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాలో ఉన్న సుమారు 2500 మాజీ సైనికుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.

త్వరలో ఆర్మీ సీఎస్‌డీ క్యాంటీన్

అధునాతన సౌకర్యాలతో నిర్మించిన సైనిక సంక్షేమ కార్యాలయంలో మాజీసైనికులు ఏదైనా సమావేశాలు నిర్వహించుకునేందుకు మీటింగ్ హాలు, రికార్డు గదులు, సీఎస్‌డీ క్యాంటీన్‌రూం ఏర్పాటు చేశారు. ఎవరైనా ఆర్మీ సిబ్బంది, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు నగరానికి ఏదైనా పని నిమిత్తం వస్తే వారు ఉండేందుకు తక్కువ ధరకు గెస్ట్‌రూం సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయంలో త్వరలోనే ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌కి తక్కువ ధరలకు నిత్యావసరాలు, సిబ్బందికి నెలవారీ కోటా మద్యాన్ని అందించేందుకు సీఎస్‌డీ క్యాంటీన్‌ను ఏర్పాటు చేయనున్నారు.

నిర్మాణానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

ఎం.చంద్రశేఖర్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి



అన్ని వసతులతో నిర్మాణం పూర్తి చేయించిన అధికారులకు మాజీ సైనికుల కుటుంబాల తరుపున ధన్యవాదాలు.నగరంలో మొదటగా కార్యాలయ నిర్మాణానికి పునాదులు వేసిన నాటి కలెక్టర్ డి.లోకేష్‌కుమార్, నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన వీపీ.గౌతమ్‌లతో పాటు నిర్మాణం పూర్తి కావడానికి సహకరించిన ప్రస్తుత కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌లకు రుణపడి ఉంటారు. వారి సంక్షేమానికి కట్టుబడి నూతన భవనం అందించినందుకు ధన్యవాదాలు తెలుపున్నాం.

భద్రాద్రి జిల్లా అభివృద్ధికి కృషి

బీజేపీ రాష్ట్రనాయకుడు తాండ్రవినోదరావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్


కలెక్టర్ జితేష్ పాటిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ రాష్ట్రనాయకులు

కొత్తగూడెంలక్ష్మీదేవిపల్లి, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని బీజేపీ రాష్ట్రనాయకుడు తాండ్రవినోదరావు, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ హామీ ఇచ్చారు. మంగళవారం కొత్తగూడెంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనతో తెలంగాణాలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. భద్రాచలం అభివృద్ధికి వంద కోట్ల నిధులు మంజూరు చేశారని, అనేక జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వేస్టేషన్‌ల ఆధునికీకరణ, సంక్షేమ పథకాలు చేపట్టిందని గుర్తుచేశారు. స్పాంజ్‌ఐరన్ పరిశ్రమ పునఃప్రారంభానికి, కేంద్రవిశ్వవిద్యాలయం,విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధిత కేంద్ర మంత్రులను కలసి విన్నవించుకున్నట్లు తెలిపారు. విమానశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,రాష్ట్రప్రభుత్వం తరుచూ స్థలాలు మార్చుతూ ప్రజలను ఆయోమయంలో పడేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ.రంగాకిరణ్, కుంజా ధర్మా, ఆకుల నాగేశ్వరరావు, భైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జీవీకే మనోహర్, పొనిసెట్టి వెంకటేశ్వర్లు, నరేంద్రబాబు,సోమసుందర్, కొదమసింహం పాండురంగాచార్యులు,క్రాంతి, రాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విమానాశ్రయం ఏర్పాటుపై కలెక్టర్‌కు వినితిపత్రం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో విమానశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు త్వరితగతిన ప్రతిపాదనలు పంపాలని కోరుతూ బీజేపీ రాష్ట్రనాయకులు, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, రాష్ట్రనాయకుడు తాండ్ర వినోదరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ.రంగాకిరణ్ మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు వినితప్రం అందజేశారు. ఆయన్ను కలెక్టరేట్‌లో కలిశారు. కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందిస్తూ తమ వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

అదాని గ్రూప్స్ అక్రమాలు, అవినీతిపై
విచారణ నిర్వహించాలి

» సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు
» ఖమ్మంలో నిరసన

ఖమ్మంటౌన్,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):అదానీ గ్రూప్స్ అవినీతి, అక్రమాలపై తక్షణమే విచారణ నిర్వహించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. సీపీఐ దేశవ్యాప్త నిరసనలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని జెడ్పీసెంటర్‌లోని బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అదాని గ్రూప్స్ చేసిన అవినీతి, అక్రమాలకు సంబంధించిన ఆధారాలు ఉన్నా, కేంద్రప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీతో(జేపీసీ) ఎందుకు విచారణ చేయించటం లేదని ప్రశ్నించారు. వెంటనే జేపీసీతో విచారణ చేయించి, అదానీ గ్రూప్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు మహమ్మద్ సలాం, తోట రామాంజనేయులు, మిడకంటి వెంకటరెడ్డి,పగడాల మల్లేష్, పోటు కళావతి,తాటి వేంకటేశ్వర్లు, యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు కాదు..
కాంగ్రెస్ పాలన ముగింపు కార్యక్రమం

» సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మంటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఏడాది పాలన పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నదని, ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కాంగ్రెస్ పాలన ముగింపు కార్యక్రమంలా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వేంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వేంకటేశ్వరరావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణిచి వేసేలా పాలన సాగించిందని అందుకే ప్రజలు తిరస్కరించారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదే తరహాలో పాలన సాగిస్తున్నదన్నారు. ఆశాకార్యకర్తల ఇళ్లకు వెళ్లి పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

పీఆర్టీయూ సంక్షేమ నిధి నుంచి ఆర్థికసాయం

ఖమ్మంఖానాపురంహవేలి డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడేపల్లిలో పని చేస్తూ అకాల మరణం పొందిన ఫిజికల్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్ మాతృమూర్తి ఎస్ వెంకమ్మకు పీఆర్టీయూ సంక్షేమ నిధి నుంచి నగదు అందజేశారు. సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం డీఈవో సోమశేఖరశర్మ లక్ష రూపాయలను అందించారు. సంఘంలో క్రియాశీల సభ్యత్వం పొందిన సభ్యులకు ఏ కారణం చేత మరణించినప్పటికీ సంఘ సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయలు అందజేయటాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు డీసీఈబీ కార్యదర్శి నారాయణ, ఎంఈఓ శైలజ లక్ష్మి, కట్టా శేఖర్ రావు, టీ ప్రసాద్, జి వీరయ్య చౌదరి, గుడిపూడి శ్రీనివాస రావు, తాళ్లూరి చంద్ర శేఖరరావు పాల్గొన్నారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	30 రూ.
వంకాయ	28
గుత్తి వంకాయ	34
బీరకాయ	58
పచ్చిమిర్చి	28
కాకరకాయ	34
బెండకాయ	24
పొట్లకాయ	38
దోసకాయ	28-44
చిక్కుడు	48
నాటుచిక్కుడు	58
గోరుచిక్కుడు	34
క్యాబేజీ	24
దొండ	28-34
సొరకాయ	20
క్యారెట్	68
క్యాప్సికం	64
ఆలుగడ్డ	36
ఉల్లిగడ్డ	60-70
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	195
కొత్తిమీర కట్ట	40

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

సినిమా CINEMA

నగరంలో చిత్రాలు..

వినోద:	పుష్ప 2
శ్రీనివాస:	పుష్ప 2
సాయిరాం:	మెకానిక్‌రాకీ
కేపీఎస్:	పుష్ప 2
తిరుమల:	పుష్ప 2
సినీ గెలాక్సీ:	పుష్ప 2

ఇళ్ల సర్వేను వేగవంతం చేయండి



ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ

నేలకొండపల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు సిబ్బందిని ఆదేశించారు. నేలకొండపల్లి ఎస్సీ, బీసీకాలనీలో జరుగుతున్న సర్వేను ఆర్డీఓ మంగళవారం పరిశీలించారు. ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ వారి ఇంటిని తప్పకుండా సర్వే చేయాలన్నారు. సర్వేలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకూడదని సిబ్బందిని హెచ్చరించారు. రాజేశ్వరపురం, అమ్మగూడెం గ్రామాల్లో సర్వేను ఆర్డీఓ పరిశీలించారు. తహసీల్దార్ జాదవ్ మాణిక్యం, ఎంపీడీఓ ఎర్రయ్య, ఎమ్మార్వై ఆలస్యం మధుసూధనరావు, కార్యదర్శులు శ్రీనివాస్ కుమార్, హరీష్‌కుమార్, నరేష్ ఉన్నారు.

పని దినాల పంచాయితీకి తెర

- కేఎంసీలో కార్మిక చట్టాలు, టెండర్ విధానంపై క్లారిటీ
- కార్మికులు, కాంట్రాక్టర్, నాయకులతో సమావేశం
- ఆదివారం సెలవు ఇవ్వాలని అధికారుల ఆదేశం



ఇరుపక్షాలతో మాట్లాడుతున్న ఉద్యాన అధికారి రాధిక

ఖమ్మంసంక్షేమవిభాగం,డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పని చేసే కార్మికుల పని గంటల పంచాయితీకి కమిషనర్ అభిషేక్ అగస్త్య ముగింపు చర్యలు చేపట్టారు. కొన్ని నెలలుగా కేఎంసీ కార్యాలయంతో పాటుగా ఖమ్మం నగరంలో పనిచేసే పారిశుధ్య, నర్సరీ, ఇతర విభాగాలు కార్మికులు, కాంట్రాక్టర్ల మధ్య వివాదాలు రావటంతో జిల్లా కార్మికశాఖ అధికారితో ఇటీవల కమిషనర్ అభిషేక్ అగస్త్య విచారణ సైతం చేపట్టారు. కొంత మంది కాంట్రాక్టర్లు కేఎంసీ నుంచి కార్మికులకు 30రోజులు హాజరు నమోదు చేస్తున్నారు. కార్మికుల చెల్లింపుల సమయంలో మాత్రం ఆదివారం పని దినాలు రోజులు కట్ చేసి వేతనాలు పంపిణీ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ఆదివారం సెలవుగా నిర్ణయం

ఖమ్మంనగరంలో నర్సరీ విభాగంలో పనిచేసే కార్మికులు, టీయూసీఐ జిల్లా కార్యదర్శి జీ రామయ్య, నాయకులతో కలిసి కమిషనర్ అభిషేక్ అగస్త్యను కలిశారు. తమతో నెలలో 30 రోజులు పనులు చేయిస్తున్నారని, ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వటం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ కేఎంసీ ఉద్యాన అధికారి బెల్లం రాధికకు సమస్య పరిష్కార బాధ్యతలను అప్పగించారు. దీంతో కాంట్రాక్టర్, నర్సరీ ఉద్యోగులు, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. కేఎంసీ టెండర్ నిబంధనల మేరకు ఒక్క రోజుకు కార్మికులకు రూ.545 వేతనం చెల్లించాలని, ప్రతీ ఆదివారం సెలవు మంజూరు చేయాలని, ఆదివారం పని చేస్తే మరుసటి రోజు సెలవు ఇవ్వాలని వివరించారు. నర్సరీ కార్మికులు మధ్య నేరుగా కాంట్రాక్టర్‌తో మాట్లాడించటంతో ఇరుపక్షాల విభేదాలు తొలగి పోయాయి. వారంలో ఆరురోజులు మాత్రమే కార్మికులకు విధులు కేటాయించి ఏడు రోజులకు వేతనాలు చెల్లించాలని, ప్రతీ నెలా వేతనాలు ఇవ్వాలని ఆదేశించారు.

గాయపరిచిన కేసులో మూడు నెలల జైలు

ఖమ్మంలీగల్,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా చందర్లపాడు మండలం బ్రహ్మాట్లపాలెం గ్రామానికి చెందిన బుదముచ్చర్ల నరసింహారావును గాయపరిచిన కేసులో మూడు నెలలు జైలుశిక్షతోపాటు రెండువేల రూపాయల జరిమానా విధించారు. ఈ మేరకు ఖమ్మం రెండో అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బింధుప్రియ మంగళవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది మంచాల వీరమ్మ కథనం ప్రకారం.. ముదిగొండ మండలం పెద్దమండవలో అత్త వెంకమ్మ, చెల్లెలైన మంచాల సీతమ్మ వద్ద 20కుంటల భూమి కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మిగిలిన 24 కుంటల భూమిని సీతమ్మ తదనంతరం వీరమ్మకి చెందే విధంగా 2017లో అగ్రిమెంట్ రాయించారు. తరువాత సీతమ్మ మరణించారు.ఈక్రమంలో సదరు భూమిలో 2017లో సీతమ్మ కుమార్తె హుస్సేనమ్మ ఆమె భర్త నరసింహారావు సాగుకు యత్నించారు. దీనిపై ప్రశ్నించగా నరసింహారావు తన భర్త గాయపరిచాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీవో జీ. రాహుల్, లైజన్ అధికారి కే. శ్రీకాంత్, బీ.నాగేశ్వరరావు, కోర్టుకానిస్టేబుల్ ఆదినారాయణ సహకరించారు.

ఆర్‌ఐలకు రెవెన్యూ డివిజన్లు కేటాయింపు

- ఆదేశాలు జారీ చేసిన కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంసంక్షేమవిభాగం, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలో ఎట్టకేలకు రెవెన్యూ డివిజన్లు కేటాయింపు జరిగింది. ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో పరిధిలో 20 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. గతంలో ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మేనేజరు కలిసి రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో 20రెవెన్యూ డివిజన్ల బాధ్యతలు చేపట్టారు.ఇటీవల మరో ఇద్దరు ఉద్యోగులను రెవెన్యూ విభాగానికి కేటాయించారు. ఈనేపథ్యంలో రెవెన్యూ డివిజన్లు కేటాయింపు మార్పుల ఆవశ్యకత ఏర్పడింది. నెలరోజులకు పైగా రెవెన్యూ డివిజన్ల కేటాయింపుపై అధికారులు కసరత్తు చేశారు. మంగళవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు రెవెన్యూ డివిజన్లు కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశారు. కాగా రెవెన్యూ డివిజన్లు కేటాయింపు పారదర్శకంగా జరగలేదని, సంబంధిత విభాగం అధికారి సిఫారస్సులను పక్కకు పెట్టి ఆపై స్థాయి అధికారులు డివిజన్లు కేటాయించారని కేఎంసీలో చర్చ జరిగింది.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్	డివిజన్
ఆర్. విజయానంద్	5, 7, 15, 16
ఏ. జ్యోతి	6,7,8,9,10,11,12
వీ. రామారావు	1,6,8,15,17,21
ఏ.సుధాకర్	1,7,13,14,16,17,18,19,20
కే. శ్రీనివాస్	1,2,3,4,12

నోట్: (రెండుసార్లు అంకెలు వచ్చిన ప్రాంతాలు ఉమ్మడి ప్రాంతాలుగా గుర్తించాలి)

పాలేరు డివిజన్ సభను జయప్రదం చేయండి

ఖమ్మంరూరల్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఏదులాపురం గ్రామంలో రేపు నిర్వహించబోతున్న సీపీఎం పాలేరు డివిజన్ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపునిచ్చారు. సభ ప్రాంగణాన్ని పలువురు నాయకులతో మంగళవారం పరిశీలించారు. ఈసభకు 600మందిప్రతినిధులు హాజరవుతారన్నారు. ఉదయం 9గంటలకు వెయ్యిమంది శ్రేణులతో ఏదులాపురంలో భారీ ర్యాలీ నిర్వహించి సభ ప్రారంభిస్తామనని తెలిపారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు.

పంచాయతీ ఎన్నికలపై నేతలతో సమీక్ష

ఖమ్మంకలెక్టరేట్,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):జిల్లాలో పంచాయతీ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం 5438 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సన్యాసయ్య , డీపీవో ఆశాలత తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ప్రచురణపై నోటిఫికేషన్‌ను గతనెల 28న నోటిఫికేషన్‌ను విడుదల చేసిందన్నారు. వీటిపై రాజకీయపార్టీల ప్రతినిధులు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు.17న పోలింగ్ స్టేషన్ల తుదిజాబితా ప్రకటిస్తామన్నారు.

నగర సమస్యలపై దశల వారీ ఆందోళనలు: సీపీఎం

ఖమ్మంటౌన్,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): నగరంలో నెలకొన్న సమస్యలపై త్వరలో దశలవారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ పేర్కొన్నారు. మంగళవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి కేవలం 3500 మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చిందన్నారు.

నేటినుంచి కేఎంసీ ఆధ్వర్యంలో సీఎం కప్ ఆటల పోటీలు

ఖమ్మంసంక్షేమ విభాగం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నుంచి మూడు రోజులు పాటు సీఎంకప్ ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం ప్రకటించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఉదయం 9గంటలకు క్రీడలు ప్రారంభమవుతాయని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. వయో పరిమితితో సంబంధం లేకుండా కబడ్డీ, కోకో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాలీబాల్‌కు 18 ఏళ్లలోపు వారు, అథ్లెటిక్స్ క్రీడలకు 14ఏళ్లలోపు, 20ఏళ్లు ఆ పైబడిన వారికి కేటగిరిలా వారీగా క్రీడాపోటీలు ఏర్పాటు చేశామన్నారు.

రఘునాథపాలెం: విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు లూధర్‌విల్సన్, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంఈవో రాములు పేర్కొన్నారు. మంగళవారం వీ వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను వారు ప్రారంభించారు. తొలిరోజు బాలికల కబడ్డీ, బాలుర వాలీబాల్ పోటీలను నిర్వహించారు.

మానవ హక్కుల దినోత్సవం

ఖమ్మంలీగల్ డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో గల ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖర్ చట్టాలు, హక్కులు విద్యార్థులకు వివరించారు. చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని చెప్పారు. మహ్మమ్మద్ జాకీరుల్లా, సంస్థ డైరెక్టర్ హరిప్రసాద్‌రావు, కో ఆర్డినేటర్ శ్రీనివాస్, నరసింహారావు పాల్గొన్నారు.

రుద్రాక్ష జాతిరత్నాల ఎగ్జిబిషన్ నేటితో ముగింపు



ఖమ్మంబైపాస్‌రోడ్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని ఆర్‌ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్లో నేపాలీ రుద్రాక్ష, జాతిరత్నాల ఎగ్జిబిషన్‌కమ్‌సేల్ నేటితో ముగియనున్నది. ఈ ఎగ్జిబిషన్‌లో ఏకముఖి నుంచి 21ముఖాల వరకు రుద్రాక్షలు, జాతిరత్నాలు లభిస్తాయని నిర్వాహకులు దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

తిరుమలాయపాలెం, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి):రైతులు పండించిన అన్ని పంటలకు ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సుబ్లేడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భగా గ్రామంలో రైతు పొలంలో డ్రమ్‌సీడర్ ద్వారా వరి విత్తే విధానాలను రైతులకు చూపించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ భూక్యా సరిత, ఏవో సీతారాంరెడ్డి, ఏఈవోలు బాలకృష్ణ, నవనీత పాల్గొన్నారు.

నర్సింగ్ అతిథి అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంఖానాపురంహవేలి డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): నగరంలోని టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఖాళీగా ఉన్న పబ్లిక్ హెల్త్ నర్స్ పోస్టుకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రాంగణం అధికారి వేల్పుల విజేత తెలిపారు. దరఖాస్తులను ఈనెల 13లోగా మహిళా ప్రాంగణంలో అందించాలని, 16న ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

‘సదరం’ క్యాంపులోనూ కష్టాలే!

కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయని అధికారులు



ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వికలాంగులు

ఖమ్మంకలెక్టరేట్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): అసలే వికలత్వం.. బతుకుజీవుడా అంటూ కకావికలంగా జీవితాన్ని గడుపుతున్నారు.. కష్టాలకు.. ఆదుకుంటారని ఆశించి సదరం క్యాంపునకు వస్తే, ఇక్కడ కూడా వారికి కష్టాలు తప్పడం లేదు. ప్రతీ మంగళవారం జిల్లా జనరల్ ఆస్పత్రిలో సదరం క్యాంపులను నిర్వహిస్తున్నారు. ప్రతీవారం నిర్వహించే ఈ క్యాంపునకు వైకల్యం ఉన్న వారు 150 మంది వరకు వస్తుంటారు. వారికి సహాయకులుగా కుటుంబీకులు కూడా క్యాంపుకు వస్తుంటారు. అయితే ఇక్కడ కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేకపోతున్నారు. దీంతో చెట్లు... స్థంబీలకు వేసిన దిమ్మెలే వారికి ఆదెరువు అవుతోంది. ఇక సహాయకులుగా వచ్చిన కుటుంబీకులకు అష్టకష్టాలు తప్పడం లేదు. కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రతీవారం నిర్వహించే క్యాంపులోనూ ఏర్పాట్లు మౌళిక సదుపాయాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

‘ఆశా’ వర్కర్లపై బైండోవర్ కేసుల నమోదు

ఖమ్మంక్రైం,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): చలోహైద్రాబాద్ కార్యక్రమానికి వెళుతున్న 63మంది ఆశావర్కర్లను అరెస్ట్ చేసి బైండోవర్ చేసినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వారు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు ఖమ్మం వన్‌టౌన్ పరిధిలో 58మందిపై మంగళవారం కేసు నమోదు చేసి బైండవర్ చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. సోమవారం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఐదుగురు ఆశావర్కర్లను అదుపులోకి తీసుకోని వారిని బైండవర్ చేసినట్లు తెలిపారు. ఆశా వర్కర్లపై అక్రమ కేసులు బనాయించడాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు ఖండించారు.

ఆశ కార్యకర్తలపై దాడి హేయం

ఖమ్మంసంక్షేమవిభాగం: ఆశ కార్యకర్తలు శాంతియుతంగా నిరసన చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం వారిపై దాష్టికం చేసిందని, ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ శిరోమణి డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి సహకరించిన వారిపై పోలీసులతో దాడి చేయటం మంచి విధానం కాదన్నారు. జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, ప్రతాపనేని శోభ, బండెల లలిత, తుడుం ఝాన్సీ, ఇస్లావత్ స్వాతి, ఇమ్మిడి చైతన్య, పూలమ్మ, గుడుచుట్టి వసుమతి, పరిమళ పాల్గొన్నారు.

రఘునాథపాలలెం: పోలీసులు దాడి చేయటం అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ నవీన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం రఘునాథపాలెం తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు నరేశ్, విజయ, దనమ్మ, సలోమి, సావిత్రి, బేబి పాల్గొన్నారు.

త్వరలో చెర్వుమాధారానికి పీహెచ్‌సీ

- రోగులకు మెరుగైన సేవలందించండి
- జిల్లా వైద్యాధికారి కళావతీబాయి



నేలకొండపల్లి పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

నేలకొండపల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లి పీహెచ్‌సీని త్వరలోనే చెర్వుమాధారానికి మారుస్తామని చేస్తామని, అప్పటివరకు ఆరోగ్య ఉప కేంద్రంలోనే నిర్వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి కళావతీబాయి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నేలకొండపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి కళావతీబాయి వైద్యలను, సిబ్బందిని ఆదేశించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలెలా అందుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరవుతున్నారా?మెరుగైనసేవలందిస్తున్నారా? అంటూ వైద్యాధికారిని ప్రశ్నించారు. డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో జరిగే మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. క్యాన్సర్ లాంటి అనుమానిత కేసులుంటే జిల్లా ప్రధాన వైద్యశాలకు రిఫర్ చేయాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, డాక్టర్‌నాగమణి, సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వరల్డ్ స్కాలర్స్‌లో ‘సెడార్ వ్యాలీ’ విద్యార్థులు



ఖమ్మంఖానాపురంహవేలి, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): నోయిడాలో ఆదివారం జరిగిన రౌండ్ స్కాలర్స్‌కప్‌లో నగరంలోని సెడార్‌వ్యాలీ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు 33 మంది ప్రతిభచూపారని పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రవిమారుత్, డైరెక్టర్ ఆర్ పార్వతీరెడ్డి తెలిపారు. మొత్తం 26 పాఠశాలలకు చెందిన 804మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. వారిలో పాఠశాలకు చెందిన పలువురు గోల్డ్, సిల్వర్, మోడల్స్ సాధించారని తెలిపారు.

తెలంగాణ స్ఫూర్తిని అవమానించారు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తెలంగాణ స్ఫూర్తిని అవమానించారని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం నగరంలోని బైపాస్‌రోడ్‌లోని విగ్రహానికి బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణతల్లి ఒక విగ్రహం కాదని, తెలంగాణా ప్రజలు ఆత్మగౌరవానికి ప్రతీకఅని పేర్కొన్నారు. తెలంగాణా సాంస్కృతిక చిహ్నాలను మారిస్తే బీఆర్ఎస్ ఊరుకోదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ మక్బూల్, బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు, పగడాల శ్రీవిద్య, మోతారపు సుధాకర్, బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణారావు, గుత్తా రవి, వంగాల వెంకట్, కొల్లు పద్మ, షకీనా, నిరోషా, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తలసీమియా చిన్నారులకు రక్తం కొరత రానివ్వం: ఏఆర్ ఏడీసీపీ



మందులను అందిస్తున్న పోలీసులు

ఖమ్మంకలెక్టరేట్,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): తలసీమియాతో చిన్నారులకు రక్తం కొరత రానివ్వమని, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్తాన్ని సమకూర్చుతామని ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి హామీ ఇచ్చారు. మంగళవారం సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ గార్గే పుట్టినరోజు పురస్కరించుకుని చిన్నారుల కోసం సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చిన్నారులకు రూ.50వేల విలువగల ఐరన్ చిలేషన్ మిషన్‌ను నార్వేకి చెందిన శ్రీనివాస్‌రెడ్డి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఏసీపీ నరసయ్య ఏసీపీ నరసయ్య, డాక్టర్ డి నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి పావని, పిఅనిత, దేవి అప్పారెడ్డి, జె.సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్సుమెంట్, డైట్‌బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం కోరారు. మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బకాయిలను వెంటనే విడుదల చేసి చదువుకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు.

రాజధాని, ఏసీ బస్సుల్లో 10శాతం రాయితీ : డీఎం



మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు వరకు నడిచే రాజధాని ఏసీ బస్సులో చార్జీపై 10శాతం రాయితీతో ప్రయాణించవచ్చని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యూ.రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 31వరకు బేసిక్ ఫెయిర్‌పై ఈ రాయితీ వర్తిస్తుందని, దీంతో ఎంజీబీఎస్‌కు అసలు రూ.690చార్జీకాగా 10శాతం రాయితీతో రూ.60 తగ్గుతుందని, బీహెచ్ఈఎల్‌కు అసలు రూ.730కాగా రాయితీతో రూ.670కే ప్రయాణించవచ్చని చెప్పారు. రాయితీలతో పాటు తాము అందిస్తున్న సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించాలని కోరారు. వివరాలకు 9959225990ను సంప్రదించాలని డీఎం కోరారు.

'ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి'

వైరా, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బ్యాంకుల్లో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి మినహాయింపు లేకుండా రూ.రెండులక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైరా రెవెన్యూ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్షమంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని తెలిపారు. రూ.రెండు లక్షల్లోపు పూర్తిగా మాఫీ కానప్పటికీ రూ.రెండు లక్షల పైనున్న రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రులు పొంతన లేని ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, మేడా శరాబందీ, కిలారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనుల ధర్నా

కల్లూరు, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ కల్లూరులో సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రగుంటపాడు గిరిజనులు మంగళవారం ఆర్డీవో కార్యాయలం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ మాట్లాడుతూ పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సహాయం అందించాలని కోరారు. ఎర్రగుంటపాడు రెవెన్యూ సర్వే నెంబర్ 756ను ఫారెస్ట్ ఆక్రమించి ఉందని దానిని సర్వే చేసి పేదలకు పంపిణీ చేసి పట్టాలు అందించాలన్నారు. ఈ మేరకు వేంసూరు మండలం వేంసూరు గ్రామంతో పాటుగా ఎర్రగుంటపాడు గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆర్డీవో రాజేంద్రగౌడ్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్‌కె. రంజాన్‌బీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, తుమ్మల అంజమ్మ, వెంకటమ్మ, సరోజని, సుజాత, శ్రీను, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా రొంపిమళ్ల
ఎత్తిపోతల పథకం

వినియోగంలోకి తేవాలని అన్నదాతల వినతి



చెట్లతో నిండిన రొంపిమళ్ల ఎత్తిపోతల పథకం

మధిర రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): చెంతనే పుష్కలంగా వైరా ఏరు నీళ్లు.. కొద్ది అడుగుల దూరంలోనే వైరా ఏటి ఒడ్డున ఎత్తిపోతల పథకం. పుష్కలంగా నీరున్నప్పటికీ రైతుల మధ్య సమన్వయం లేకపోవడం, అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో పదేళ్లుగా రొంపిమళ్ల ఎత్తిపోతల పథకం మూలనపడింది.

రొంపిమళ్ల గ్రామంలో వైరా నది ఒడ్డున 190ఎకరాలకు సాగునీరందించేందుకు గతంలో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. మొదట్లో రైతులందరూ సమన్వయంతో ఈ పథకాన్ని నడిపించుకున్నారు. వరిపంటలు కూడా ఈ పథకం కింద బాగానే పండాయి. గ్రామంలో రైతుల మధ్య సమన్వయం కొరవడడంతో గత పదేళ్లుగా ఈ ఎత్తిపోతల పథకం మూలనపడింది. ఈ లిఫ్టుకు ఉన్న మూడు 20హెచ్‌పీ మోటార్లు తుప్పుపట్టిపోయాయి. లిఫ్టు బావి పూడిపోయి ఆపైపులు కూడా శిథిలమయ్యాయి. స్టార్టర్లు మరమ్మతులకు గురయ్యాయి. ఈ పథకం వినియోగంలో లేకపోవడంతో ఆయకట్టు రైతులంతా వరిపంట వదిలేసి జామాయిల్, సుబాబుల్ వంటి పంటలు వేసుకున్నారు.

నూతన ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలి

ప్రస్తుత ఎత్తిపోతల పథకం మూతపడటంతో రొంపిమళ్ల గ్రామం ఏటి ఒడ్డున నూతనంగా మరో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామరైతులు కోరుతున్నారు. రొంపిమళ్ల గ్రామ సమీపంలో వైరా నదిపై నాగపూర్ రోడ్డు హైవే వెళ్తున్న కారణంగా అక్కడ బ్రిడ్జి కూడా వస్తుంది. ఈ బ్రిడ్జి కెనాల్ వద్ద చెక్‌డ్యాం ఏర్పాటుచేసి కొద్దిదూరంలో లిఫ్టు ఇరిగేషన్ నిర్మిస్తే రొంపిమళ్ల, మల్లారం, ఎండపల్లి రెవెన్యూలో వెయ్యి ఎకరాల్లో పంటలు సాగులోకి వస్తాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టిసారించి నూతన ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

నూతన లిఫ్టును మంజూరు చేయాలి

తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, రైతు, రొంపిమళ్ల



ప్రస్తుతం ఉన్న లిఫ్టు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దాని స్థానంలో మరో ఎత్తిపోతల పథకం మంజూరు చేసి రొంపిమళ్ల రెవెన్యూ అంతటికి పంట పొలాలకు నీరందిస్తే బాగుంటుంది. ప్రజాప్రతినిధులు ఆదిశగా కృషిచేయాలి. అధిక పంటలు పండేందుకు అవకాశం ఉంటుంది.

నీటి ఇబ్బందులను తీర్చాలి

● అయిలూరి పుల్లారెడ్డి, రైతు, రొంపిమళ్ల



ఎత్తిపోతల పథకం కింద మాకు పదెకరాల పొలం ఉంది. తమ గ్రామ పొలాలు వైరా ఏటి పక్కనే ఉన్నాయి. ఈ పథకం మూలనపడి పదేళ్లు అవుతుంది. లిఫ్టు పనిచేయకపోవడంతో వరి వేయకుండా సుబాబుల్, జామాయిల్ వంటి పంటలు సాగుచేయాల్సి వస్తుంది. చెంతనే నీరున్నప్పటికీ తమ పొలాలకు ఉపయోగం లేకుండా పోతుంది. అధికారులు స్పందించి నూతన పథకాన్ని మంజూరు చేయాలి.

నాణ్యమైన ఉత్పత్తి సాధించాలి

సత్తుపల్లి, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ అంకితభావంతో పని చేసి నాణ్యమైన ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచాలని జేవీఆర్ ఓసీ పీవో ఎన్‌వీఆర్.ప్రహ్లాద్ అన్నారు. మంగళవారం ఓసీలో మల్టీ డిపార్టుమెంట్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కే.హనా సుమలత, ఎన్.యోహాన్, బీ.శివకేశవరావు, కే.సూర్యనారాయణ, డీ.శ్రీనివాసరావు, పీ.నరసింహారావు, రమాకాంత్, కే.దేవదాస్, సూపర్‌వైజర్లు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు మధిరలో భగవద్గీతపై పోటీలు, ప్రవచనాలు

మధిర, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మధిరలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో గీతా జయంతి సందర్భంగా ఈనెల 11వతేదీ బుధవారం భగవద్గీత ప్రవచనాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గీతా ప్రచార పరిషత్ నిర్వాహకులు శివరాజు శ్రీనివాసరావు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు భగవద్గీత, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

'మానవహక్కులపై ప్రచారం జరపాలి'

సత్తుపల్లిరూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) : మానవ మనుగడకు అవసరమైన హక్కులపై గ్రామగ్రామాన ప్రచారం జరపాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ మండల అధ్యక్షుడు వలపర్ల రవికుమార్ ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలను రూపొందించాలని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రవికుమార్ కోరారు.

14నుంచి మధిరలో ఉపాధి అవకాశాలపై శిక్షణ

మధిర, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): యువతులకు స్కిల్ శక్తి కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలపై ఈనెల 14నుంచి నాలుగు రోజుల పాటు శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అనిల్‌కుమార్ నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉచిత శిక్షణ కార్యక్రమంలో మేకప్, బ్యూటీషియన్ కోర్సులు నేర్పడం జరుగుతుందని పేర్కొన్నారు. మొత్తం 15 రకాల అవసరమైన శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం సర్టిఫికేట్ అందజేయడం, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈనెల 12వతేదీ వరకు శిక్షణా కేంద్ర వద్దకు స్వయంగా ఆధార్ కార్డుతో వచ్చి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

నష్టపోయిన మిరప రైతులను ఆదుకోవాలి

బోనకల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కల్తీ విత్తనాలతో నష్టపోయిన మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబులు డిమాండ్ చేశారు. మండలంలోని తూటికుంట్ల గ్రామంలో కల్తీ విత్తనాల వల్ల దెబ్బతిన్న మిరప పంటలను మంగళవారం వారు పరిశీలించి మాట్లాడారు. కల్తీ విత్తనాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుళ్లూరి రమేష్, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బందం శ్రీను పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటికలో కంప చెట్లను తొలగించాలి

మధిరటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మధిర శివాలయం వద్ద గల హిందూ స్మశాన వాటికను వెంటనే శుభ్రం చేయాలని ఆర్యవైశ్య, బ్రాహ్మణ పరిషత్ నాయకులు మంగళవారం మధిర మునిసిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. స్మశాన వాటికలో కంపచెట్లు విపరీతంగా పెరిగాయని వెంటనే వాటిని తొలగించాలని వినతిపత్రం లో కోరారు. చారుగుండ్ల నరసింహమూర్తి, మహంకాళి శ్రీనివాసరావు, కృష్ణారావు, ప్రసాద్, పట్టాభిరామశర్మ, భాస్కరశాస్త్రి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్ గౌడ్



వైద్యులకు సూచనలిస్తున్న డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్ గౌడ్

సత్తుపల్లిరూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలందిస్తూ, డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డీసీహెచ్‌ఎస్ రాజగోపాల్ గౌడ్ ఆదేశించారు. మంగళవారం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నూతన భవనాన్ని ఆయన పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, డెలివరీ కేసులు పెంచాలని, ఆసుపత్రిలో నిల్వ ఉన్న మందులు, అవసరమైన మందులు, ఎక్స్‌పైరీ అయిన మందుల జాబితాను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పీ.వసుమతిదేవి, ప్రేమలత, గ్రీష్మ, సాంబశివరావు, పృథ్వీ, ప్రణయ్, సాత్విక్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ చర్య తెలంగాణ సమాజానికే అవమానం

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు



తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కమల్‌రాజు

మధిరటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ తెలంగాణ సమాజానికే అవమానమని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం మధిరలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయంలో మేధావులను సంప్రదించి అనేక చర్చల తరువాత తెలంగాణ తల్లి విగ్రహానికి రూపమిచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ గుర్తును పోలిన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ వాదానికి ద్రోహం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, చింతకాని, ఎర్రుపాలెం పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, పంబి సాంబ, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగె శ్రీను, బిక్కి కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాత తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. మండల మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, జడల వెంకటేశ్వర్లు, జడల వసంత, కోటేశ్వరరావు, రాజేష్, కళ్యాణ్, ఖలీల్, అప్పారావు, వికాస్, పొడుగు హరీష్, దుబే తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు

కల్లూరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పెనుబల్లి మండలం ఏరుగట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు కోరారు. మంగళవారం ఆయన రైతుల తరుపున కల్లూరు ఆర్డీవోను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరుగట్లలో గత 45 రోజుల నుంచి రైతులు తమ ధాన్యాన్ని కల్లాలో ఆరబెట్టుకొని అమ్ముకునేందుకు సిద్ధంగా ఉండగా, స్థానికంగా కొంతమంది నాయకులు కేంద్రాన్ని అందుబాటులో లేకుండా చేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఒక వైపు రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెబుతుండగా, అధికార పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ కేంద్రాలు అందుబాటులో లేకుండా చేయడంతో ఇక్కడ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటి వరకు కాలయాపన చేస్తునే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆర్డీవో బుధవారం నుంచి ఏరుగట్లలో కల్లాలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి పడిగల మధుసూదన్‌రావు, బొర్రా నరిసింహారావు, పుల్లారావు, నరిసింహారావు పాల్గొన్నారు.

'సత్తుపల్లి మునిసిపాలిటీలో అవినీతిపై విచారణ జరపాలి'

సత్తుపల్లిరూరల్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి) : సత్తుపల్లి మునిసిపాలిటీలో గత కొన్నేళ్లగా జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని మునిసిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, నాగుల్‌మీరా, కంటె నాగలక్ష్మిలు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఇక్కడి అవినీతిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. మంగళవారం సత్తుపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వార్డులలో ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లాలు ఒకొక్కటి రూ.2,600విలువకాగా రూ.6,500చొప్పున బిల్లు చేశారని ఆరోపించారు. అదికూడా 23వార్డులలో 230బల్లలు ఏర్పాటు చేసినట్లు చెప్పి 151మాత్రమే కొనుగోలు చేసి మిగలిన డబ్బులు స్వాహా చేశారని విమర్శించారు. దీనికి సంబంధించి తాము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే హడావుడిగా బీఆర్ఎస్ రంగులు వేసిన బల్లలు కొన్ని వార్డులలో మాత్రమే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రోడ్లు ఊడ్చే యంత్రాన్ని ఊరుపేరూ లేకుండా కొనుగోలు చేసి రూ.40లక్షలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇక్కడ జరిగిన అక్రమాలకు అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని, జరిగిన అక్రమాలపై తమ ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరుపుతుందన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన ఇల్లూరు హైస్కూల్



విద్యార్థికి మెమోంటో అందజేస్తున్న దృశ్యం

మధిర రూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం ఇల్లూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైంది. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి సీహెచ్.జగదీష్ జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొని మొబైల్ ఎయిర్ కూలర్ నమూనా తయారు చేసి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఖమ్మంలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో ఈ విద్యార్థికి డీఈవో సోమశేఖరశర్మ, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేతులమీదుగా మెమోంటోను అందజేశారు. జగదీష్‌ను పాఠశాల హెచ్ఎం అబ్దుల్ రషీద్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

బోనకల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ సర్వే వివరాలను ప్రత్యేక యాప్‌లో త్వరితగతిన నమోదు చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. బోనకల్ రెవెన్యూ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం బోనకల్ ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను యాప్ ద్వారా నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, తహసీల్దార్ పొన్నం చందర్, ఎంపీడీవో ఆర్.రమాదేవి, ఏపీఎం పద్మలత పాల్గొన్నారు.

ముదిగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ నమోదు సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని డీపీవో ఆశాలత ఆదేశించారు. మంగళవారం ముదిగొండ మండలం మేడేపల్లిలో జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఇంతవరకు ఎన్ని కుటుంబాలను సర్వే చేశారని, ఇంకా ఎన్ని కుటుంబాలు చేయాల్సి ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ నమోదులో ఎటువంటి తప్పులు దొర్లకుండా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీవో వాల్మీకి కిషోర్, కార్యదర్శి రమ్య, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

కల్లూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై చేపట్టిన క్షేత్ర స్థాయి సర్వే కార్యక్రమాన్ని మంగళవారం కల్లూరు ఆర్డీవో రాజేంద్రగౌడ్ పేరువంచ గ్రామంలో పరిశీలించారు. సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పసుమర్తివారి చెరువును పరిశీలించిన ఆర్డీవో

వేంసూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో వేంసూరు పసుమర్తివారి చెరువులో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. చెరువును కాపాడరూ అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు మంగళవారం ఆర్డీవో రాజేంద్రగౌడ్ పసుమర్తివారి చెరువులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ చెరువు కింద 135ఎకరాల్లో సన్న, చిన్నకారు రైతుల భూములు ఉన్నాయని, తమకు న్యాయం చేయాలని ఆర్డీవోను రైతులు కోరారు. ప్రస్తుతం చెరువులో జరుగుతున్న నిర్మాణానికి ఎంత భూమి పోయిందని సర్వే చేసి, నివేదిక అందించాలని తహసీల్దార్ రాజును ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐలు చిరంజీవి, శ్రీనివాసరావు, రైతులు గాదె బ్రహ్మానందరెడ్డి, గోదా రోశయ్య, సంబారు వెంకటేశ్వరరావు, కొండేటి కృష్ణయ్య, గాదె వెంకటరెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రగౌడ్

ధాన్యం శుద్ధి చేసే యంత్రాల అందజేత

మధిరటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం శుద్ధి చేసే యంత్రాలను జిల్లా మార్కెటింగ్ అధికారి అబ్దుల్ హలీం మంగళవారం మధిర మార్కెట్ యార్డుకు అందజేశారు. మధిర మార్కెట్ యార్డు పరిధిలోని కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యం శుభ్రం చేసుకునేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయని అయన తెలిపారు. హర్యానా రాష్ట్రం నుంచి ఒక్కోటి రూ.60 వేలు విలువ చేసే 28 యంత్రాలను తెప్పించి మధిర మార్కెట్ యార్డుకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కారేపల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): సత్తుపల్లిలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. మంగళవారం మండల పరిధిలోని మాణిక్యారం ఉన్నత పాఠశాలలో మహాసభల పోస్టర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేలోత్ కిషన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారావు, బానోత్ మంగిలాల్ ఉన్నారు.

'కార్మికుల హక్కులను అమలు చేయాలి'

సత్తుపల్లిరూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): బెల్ట్ క్లీనింగ్, రైల్వే కాంట్రాక్టు, నర్సరీ కార్మికులకు అందాల్సిన వేతనాలతో పాటు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ప్రోగ్రెసివ్ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) నాయకులు సీవై.పుల్లయ్య, ఏ.వరత్‌లు కోరారు. మంగళవారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కిష్టారం ఓసీపీలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్రసాద్, సురేష్, కన్నయ్య పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం



కొణిజర్లలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఏన్కూరు, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం గ్రామపంచాయతీ స్థాయి బాలుర సీఎం కప్ క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈకార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ రఫి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కూరాకుల సైదయ్య, ఎంపీవో జీవీఎస్‌నారాయణ, గుడ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

కొణిజర్ల, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): స్థానిక మైనారిటీ పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎంపీడీవో రోజారాణి, తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అబ్రహం, పీడీలు రంజాన్, మక్కా వెంకటేశ్వర్లు, నరసింహారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఎర్రుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీలను తహసీల్దార్ మన్నె ఉషాశారద మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బి.సురేందర్, ఎస్ఐ వెంకటేష్, ఎంపీవో గంధం శ్రీలక్ష్మి, ఎంఈవో మురళీమోహన్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి, అనుమోలుకృష్ణారావు, పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బోనకల్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తహసీల్దార్ పొన్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, ఎంఈవో దామాల పుల్లయ్యలు పేర్కొన్నారు. మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో చేబ్రోలు వెంకటేశ్వర్లు, కొంగర భూషయ్యలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుబాబు, తాళ్లూరి సురేష్ పాల్గొన్నారు.



ఏన్కూర్‌లో క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

పెనుబల్లి, డిసెంబరు 10: సీఎం కప్ క్రీడలు పెనుబల్లి మండలంలో నిర్వహణ వివాదాస్పదంగా మారింది. మంగళవారం ఎంపీడీవో అన్నపూర్ణ వీఎంబంజర్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం భోజనానికి విరామం ప్రకటించగా వీఎంబంజర్ కార్యదర్శి ప్రసాద్ క్రీడలను నిర్వహిస్తున్న పీఈటీలకు మధ్య చిన్న వివాదం తలెత్తగా అది చిలికిచిలికి గాలివానలా మారింది. దీంతో కార్యదర్శి క్రీడా ప్రాంగణమైన పాఠశాలలో ఉన్న టెంట్లు, కుర్చీలను తొలగించి పంచాయతీ కార్యాలయంలో వేయించారు. పరిస్థితి చేజారుతుందని భావించిన ఎంఈవో సత్యనారాయణ జోక్యం చేసుకొని మళ్లీ సాయంత్రం మూడున్నరగంటల సమయంలో టెంట్లు లేకుండానే క్రీడలను నిర్వహించారు. తాము భోజనం కోసం వచ్చామా అని పీఈటీలు ఎంఈవో దృష్టికి తీసుకువచ్చారు. ఎంఈవో పీఈటీలకు సర్దిచెప్పిన క్రీడలను కొనసాగించారు.

చెక్కుల పంపిణీ

మధిరటౌన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఐదుగురికి రూ.మూడు లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిడమానూరి వంశీ, తూమాటి నవీన్ రెడ్డి, చావా వేణు, బాలరాజు, కర్నాటి రామారావు, రవి, బాలరాజు పాల్గొన్నారు.

హెచ్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రుక్మిణికి సన్మానం



రుక్మిణిని సన్మానిస్తున్న దృశ్యం

కల్లూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి యాదవ్‌ను ఘనంగా సత్కరించారు. కాకినాడ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం తరుపున జడ్జీ రఘుపతి వసంతకుమార్, డీఎస్పీ విష్ణురఘువీర్, సంస్థ చైర్మన్ బోడ్డపాటి దానులు సత్కరించారు. ఈ వేడుకలకు నాలుగు రాష్ట్రాల నుంచి హ్యూమన్ రైట్స్ ఫౌండేష్ బృందాలు పాల్గొన్నాయి.